నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
మంగళవారం
26-3-2024
పేజీలు 13
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# విశాఖలో యువత కేరింత



**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** రంగుల రంగుల హోళీ మనింటికొచ్చేసింది. హోళీ ఆయారే కుర్రకారు కేరింతలు కొట్టింది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోళీని అభివర్ణిస్తారు. పాఠశాలలకు కూడా సెలవు కావడంతో సోమవారం ఉదయం నుంచే విశాఖ విద్యార్థులు స్నేహితులతో కలిసి బీచ్‌కు వెళ్లారు. సముద్ర స్నానం చేసి సంబరాలు జరిపారు.

పలు చోట్ల ప్రైవేట్ సంస్థలేర్పాటు చేసిన హోళీ సంబరాల్లో యువతీ, యువకులు ఒళ్లింత తుళ్లింత కావాలిలే అనుకుంటూ రెయిన్ డ్యాన్స్ చేశారు. బీచ్ ప్రాంతాలు కిటకిటలాడాయి. వుడా పార్కుతో పాటు పలు హోటళ్లలో నిర్వహించిన హోళీ సంబరాలు అంబరాన్నంటాయి.

## విశాఖ తీరంలో ఇద్దర్ని కాపాడిన

# లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** సముద్రంలో దిగుతున్న వారికి ఎన్ని జాగ్రత్తలు చెబుతున్నా వారు వినడం లేదు. హెూళీ సందర్భంగా పాండురంగాపురం పాయింట్ వద్ద బీచ్‌లో స్నానానికి దిగిన నలుగురిలో ఇద్ద రు అలలకు కొట్టుకుపోతుండగా అక్కడే విధులు నిర్వహి స్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డులు కాపాడగలిగారు. బీచ్ పెట్రోలింగ్ పోలీస్ గణపతి వారిని ఒడ్డుకు రప్పించి కౌన్సెలింగ్ చేశారు. రైల్వే న్యూ కాలనీకి చెందిన కౌశిక్ (20), బషీర్ (19) మరో ఇద్దరు స్నేహితులతో కలిసి సోమవారం ఉదయం ఆర్కేబీచ్ కు వెళ్లారు. నలుగురూ కేరింతలు కొడుతుండగా కౌశిక్, బషీర్ అలలకు కొట్టుకుపోతుండగా లైఫ్ గార్డులు జె.హరీష్, ఎం.నవీన్, బి. అరవింద్, మిగతా 2లో

# వీడని ఉత్కంఠ..

# గంటా!



## భీమిలీపై తేలని కూటమి పంచాయతీ-జనసేనకు కేటాయించాలని ఆ వర్గాల ఒత్తిడి-రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం

**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** విశాఖ పాలిటిక్స్ లో హాట్ సీట్ కాక రేపుతోంది. కూటమిలోని నేతలు నువ్వా.. నేనా అన్నట్లుగా పోటీ పడుతూ ఈ సీటును కైవశం చేసుకోవడానికి ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. ఈసారి ఎలాగైనా సరే ఆస్థానం నుంచే పోటీ చేసి గెలవాలని ఓ మాజీ మంత్రి మొండి పట్టు పట్టుకుని కూర్చున్నారు. ఐదేళ్ల పాటు నియోజ కవర్గాన్ని వీడకుండా ప్రజా సమస్యలపై పోరాడిన తనకు పార్టీ అధినేత ఏనాడో హామీ ఇచ్చారని మరో నేత బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. ఇంతకీ ఈ హాట్ సీట్ ఎక్కడా.. ఎవరా నేతలు...!విశాఖలోనే కాదు.. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానంగా భీమిలి నియోజకవర్గం మారిపోయింది. ఈ స్థానాన్ని ఎలాగైనా సరే తన ఖాతా లోనే వేసుకుని అధికార, విపక్ష నేతలు వ్యూహాత్మకంగా ఎగురు వేస్తున్నారు. అధికార వైసీపీ ఈసారి కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును మరోసారి బరిలో నిలుపుతోంది. అయితే టీడీపీ, జనసేన, బీజేపీ

# పంతం నెగ్గించుకున్న 'కోళ్ల'

## గుంతలో పడ్డ గొంప -విజయం ఎవరిది...?



గొర్లె సూరిబాబు
(విజయనగరం బ్యూరో)

: విజయనగరం శృంగవరపుకోట నియోజకవర్గం లో కోళ్ల లలిత కుమారి తన పంతం నెగ్గించుకున్నారు. శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న కోళ్ల లలిత కుమారి ఈసారి టిక్కెట్ కోసం తీవ్ర పోటీ ఎదుర్కొన వలచి వచ్చింది. జిల్లాలోని దాదాపు గా అన్నీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను మిగతా 2లో

## ఈ వేసవి దాహార్తి తీరేనా?



10 లో

## రానున్న రోజుల్లో రాష్ట్రానికి మరింత మంచి జరిగాలి



6 లో

# వైభవంగా అనంతుడి రథోత్సవం

## అనంతుని నామంతో కదిలిన రథ చక్రాలు



పద్మనాభం, మార్చి25,మేజర్ న్యూస్: పద్మనాభం పుణ్యక్షేత్రంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న అనంత పద్మనాభస్వామి వార్షిక తిరు కళ్యాణోత్సవాలలో బాగంగా ఆదివారం అర్ధరాత్రి స్వామి వారి రథోత్సవంను ఆలయ అధికారులు,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు కన్నుల పండువగా మిగతా 2లో

# ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంతానవృద్ధికి చర్యలు

## జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ



**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** అంతరిం చిపోతున్న ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణకు, సంతానోత్పత్తికి, పరిశుభ్రతా చర్యలు చేపట్టనున్నట్టు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని వివిధ బీచ్‌ల్లో ఇప్పటికే చేపట్టిన ఎకో వైజాగ్ నేపథ్యంలో ఎకో బ్లూ వంటి కార్యక్రమాల్లో భాగంగా మెకానికల్ బీచ్ క్లీనింగ్ యంత్రాలతో మిగతా 2లో

# బడుగుల ప్రాణాలకు రక్షణ కరువు

## - సీఎం సొంత జిల్లాలోనే చేనేత కుటుంబం ఆత్మహత్య

## ఏపీని గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చేశారు- ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి గొండు శంకర్



శ్రీకాకుళం, మార్చి 25, మేజర్‌న్యూస్:వైసీపీ అరాచక పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రాణాలను రక్షణ కరువయిందని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో సోమవారం ఆయన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ సీఎం సొంతజిల్లా కడపలోని రాజంపేటలో మూడెకరాల మిగతా 2లో

# కోడ్ అమలులో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

## జిల్లా ఎన్నికల అధికారి, విజయనగరం కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, మార్చి 25, మేజర్‌న్యూస్ :ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిన 48 గంటలలోనే బహిరంగ ప్రదేశాలలో ఉన్నటు వంటి పోస్టర్లు, ఫ్లెక్సీ లు, ఫోటో లు, ఇతర రాజకీయ సంబంధమైన ప్రకటనలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని చోట్ల తొలగించలేదని పత్రికలలో వార్తలు వస్తున్నాయని, గడువు ముగిసినా తొలగించని అధికారుల పై కోడ్ ఉల్లంఘన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ భవనాల పై ఉన్న పోస్టర్లను, ఫ్లెక్సీలు, ఫోటో లు, ప్రభుత్వ వెబ్సైటు లో నున్న ప్రకటనలను 24 మిగతా 2లో



## ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంతానవృద్ధికి చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

నిత్యం బీచ్‌ల్ని పరిశుభ్రంగా ఉంచుతున్నా మన్నారు. ఆలివ్ రిడ్లే తాబేళ్లు తీర ప్రాంతాల్లో ఏటా అక్టోబర్, నవంబర్ నెలల్లో వలస వచ్చి, గుడ్లు పెట్టి వాటి సంతానాన్ని వృద్ధి చేసుకొని, మళ్లీ మే నెలలో **మిగతా 2లో** వచ్చి వాటి పిల్లలతో సముద్రంలో చేరుకుంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణకు రామకృష్ణా బీచ్, సాగర్ నగర్, చేపలుప్పాడ, పెద నాగమయ్యపాలెం బీచ్‌ల్లో ఇకపై మెకానికల్ బీచ్ క్లీనింగ్‌కు బదులు మే నెల చివరి వరకు మ్యాన్యువల్ పద్ధతిలోనే పారిశుద్ధ్య కార్మికులతో పరిశుభ్రతా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. బీచ్ సందర్శకులు, పర్యాటకులు వ్యర్థాల్ని బీచ్‌ల్లో పడేయకుండా సమీపంలోని డస్టబిన్లలో వేయాలని, తాబేళ్ళ సంతాన ఉత్పత్తికి ఆటంకం కలిగించొద్దని సాయికాంత్ వర్మ కోరారు.

## వైభవంగా అనంతుడి రథోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారు. అయితే కళ్యాణ మహొత్సవంలో ఈ రథోత్సవం అత్యంత ముఖ్యమైనది. దీంతో అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. దీంతో పద్మనాభం గ్రామం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం రాత్రి బారీ అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అయితే అర్ధరాత్రి శ్రీదేవి భూదేవి సమేతుడైన అనంత పద్మనాభస్వామిని పల్లకీలో కుంతీమాధవస్వామి ఆలయం నుండి తీసుకెళ్లి అప్పటికే ఆకర్షణీయంగా అలంకరించిన రథంపై అర్చకులు వేంచేయించారు. అనంతరం పూర్వ సాంప్రదాయ ప్రకారం తొలిపూజను స్థానిక పోలీసు ప్రధాన అధికారి చేయాలి. ఈనేపధ్యంలో సి.ఐ.శ్రీదర్ రథంపై స్వామివారికి తొలిపూజ చేసారు. అనంతరం అనంతుని రథ చక్రాలు అనంతుని నామంతో కదిలాయి. రథంపై ఉన్మ స్వామికి ప్రజలు జేజేలు పలికారు. గ్రామ పురవీదుల గుండా ఆలయం వెనుకవైపు నుంచి సోమవారం తెల్లవారు జాముకి స్వామివారి రథం యదాస్థానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాత్రి భక్తులు ఆలయంలో బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఒ నానాజీబాబు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## కోడ్ అమలులో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

**మొదటిపేజీ తరువాయి**

గంటల్లోనే తొలగించవలసి ఉందని, ఇక పై ఎక్కడైనా కోడ్ అమలు లో పై నిర్లక్షయంగా ఉంటే సహించేది లేదని, అటువంటి అధికారుల పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ భవనాలపై ఉండే ప్రకటనలను కూడా 72 గంటల్లోనే తొలగించవలసి ఉందని, కోడ్ వచ్చి 10 రోజులవుతున్నందున యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేసుకొని తక్షణమే తొలగించాలని ఆదేశించారు.

## విశాఖ తీరంలో ఇద్దర్ని కాపాడిన లైఫ్ గార్డులు

**మొదటిపేజీ తరువాయి**

పి. అచ్చన్న, ఎం.ధనరాజు వారి కాపాడి ప్రాణాల్ని రక్షించారు. నీళ్లు ఎక్కువగా తాగేయడంతో ప్రాథమిక చికిత్సగా సీపీఆర్ నిర్వహించారు. ఒకరు బానే ఉండడంతో మరొకర్ని కేజీహెచ్‌కు తరలించారు. లైఫ్‌గార్డుల్ని సందర్శకులు అభినందించారు.

## పంతం నెగ్గించుకున్న 'కోళ్ల'

**మొదటిపేజీ తరువాయి**

ప్రకటించినప్పటికి శృంగవరపుకోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే విషయం లో ఆలస్యం అయ్యింది. సుమారు యాభై ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కోళ్ల కుటుంబం రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ఉంది. కోళ్ల అప్పల నాయుడు మంత్రి గా పని చేసి సుమారు ఏడు సార్లు ఎమ్మెల్యే గా పని చేశారు. కోళ్ల లలిత కుమారి రెండు సార్లు ఎమ్మెల్యే గా శృంగవరపుకోట నుంచి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఒకసారి ఓటమి చవిచూశారు. శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గా ఉన్న కోళ్ల లలిత కుమారి కి గోంప కృష్ణ రూపంలో గట్టి పోటీ ని ఎదుర్కొన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గం లో ఏడాదిగా కోళ్ల, గొంప వర్గాలుగా విడిపోయి పోటాపోటీగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించేవారు. దింతో కోళ్ల లలిత కుమారికి గొంప కృష్ణ రూపంలో టిక్కెట్ ఎసరు వచ్చే పరిస్థితి వరకు వచ్చింది. శృంగవరపుకోట నియోజకవర్గంలో ఒకానొక దశలో గొంప కృష్ణ టిక్కెట్ ఖరారు అయ్యిందన్న ప్రచారం కూడా జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రెండు లిస్టుల్లో శృంగవరపుకోట నియోజకవర్గం కు ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ప్రకటించక పోవడంతో ఇక టిక్కెట్ గోంప కృష్ణ కే ఖరారు అవుతుందన్న ప్రచారం తీవ్రంగా జరిగింది. మూడో లిస్ట్ లో కోళ్ల లలిత కుమారి పేరు శృంగవరపుకోట నియోజకవర్గంను ప్రకటించడం తో కోళ్ల లలిత కుమారి వర్గం సంబరాల్లో మునిగి తెలుతున్నారు. గొంప కృష్ణ గుంతలో పడినట్టు అయ్యింది. శృంగవర పుకోట నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ సాధించడంతో కోళ్ల లలిత కుమారి తన పంతం నెగ్గించుకుని విజయం సాధించినట్లయ్యింది

# బడుగుల ప్రాణాలకు రక్షణ కరువు

**మొదటిపేజీ తరువాయి**

పొలం అమ్ముదామని అనుకోగా రికార్డులు తారుమారు కావడంతో మనస్తాపానికి గురైన చేనేత కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. తీరా చూస్తే పొలం వేరే వాళ్ల పేరుతో రికార్డుల్లో ఉందని.. రెవెన్యూ అధికారులు మోసం చేశారని, ఏమి చేయలేని స్థితిలో చనిపోతున్నట్లు వారు అందులో పేర్కొనడం బాధాకరమన్నారు. యువత భవిత చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియాలో కూనం పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నాయకుడు కూనం కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యులేనని వివరించారు. బ్రెజిల్ దేశాధ్యక్షుని పుట్టినరోజుకు విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారు సీబీఐ అధికారుల విధులకు ఏపీ ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకాలు కల్పించారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెం.1 స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి.. గంజాయి, రవాణాలో నెం.1 స్థానానికి చేర్చాడని విమర్శించారు. విశాఖను స్టేట్ క్యాపిటల్గా మారుస్తానని చెప్పి.. డ్రగ్ క్యాపిటల్గా మార్చారని దుయ్యబట్టారు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం హై సీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబందాలున్నాయని చెప్పారు. ఈ కంటెయినర్ లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర పధార్ధాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని వివరించారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరా దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని అన్నారు. ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్ ట్ తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొ హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని చెప్పారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయని వివరించారు. బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్ రెడ్డి తన అధికారులను పంపారా? కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ఇళ్లూ, ఒళ్లూ, ప్రాణాలు నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్గా మారుస్తున్నారని తెలిపారు. జగన్ రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా, నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి, గేమి క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారని కూనం వీరభద్రరావు కరోనా సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్కి రూ.50 లక్షలు విరాళం ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాండ్రంకి శంకర్, రెడ్డి గిరిజాశంకర్, అంబటి లక్ష్మి రాజ్యం,నాగేంద్రయాదవ్, మూకళ్ల శ్రీను, దేశెల్ల విస్సు, సత్యం, రమణ, గొండు చిన్నారావు, గొండు శ్యామసుందరరావు, బుర్రి మధు, తదితరులు పాల్గొన్నారు.

## వీడని ఉత్కంఠ..గంటా!

**మొదటిపేజీ తరువాయి**

కూటమిలో ఈ సీటు తలపోటుగా మారింది. భీమిలి స్థానం నుంచే తాను పోటీ చేస్తానంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పట్టుపడుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసినందున, ఈసారి కూడా తనకు సానుకూలంగా ఉండటంతో ఇక్కడ నుంచే పోటీ చేస్తానని గంటా టీడీపీ అధినేత చంద్రబాబు ముందు చెప్పేశారు. అయితే పార్టీ వ్యూహరచనలో భాగంగా గంటా శ్రీనివాసరావును విజయనగరం జిల్లా చీపురపల్లి నుంచి పోటీ చేయించాలని భావిస్తోంది. ఇందుకు గంటా ససేమీరా కుదరదని పదే పదే చెబుతున్నారు. దీంతో టీడీపీ అధిష్టానం దిక్కుతోచని స్థితిలో గంటా శ్రీనివాసరావు పేరును భీమిలి నియోజకవర్గానికి పరిశీలన చేస్తూ ఐవీఆర్ ఎస్ సర్వే చేపట్టింది. ఈ సర్వే లో కూడా తమకే సానుకూలంగా వచ్చిందంటూ గంటాతో పాటుగా ఆయన అనుచరులు కూడా ఉద్ఘాటిస్తున్నారు. అయితే భీమిలి వ్యవహారంలో టీడీపీ ఆలోచన ఏంటన్నది కూడా చర్చ మొదలైంది. గంటా శ్రీనివాసరావును చీపురపల్లికి పంపిస్తే, భీమిలి బరిలో ఎవరిని పెట్టాలనుకుంటోందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో పలువురు కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. అనకాపల్లి ఎంపీ సీటు ఆశించి భంగపాటుకు గురైన బైరి దిలీప్ చక్రవర్తి, నెల్లిమర్ల సీటు ఆశించి నిరాశకు గైరన కర్రోతు బంగర్రాజు, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త కోరాడ రాజబాబు పేర్లను టీడీపీ పరిశీలిస్తోందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. గంటా శ్రీనివాసరావు నిజంగా చీపురపల్లికి వెళ్లినట్లైతే, భీమిలిలో టీడీపీ తరుపున వీరిలో ఎవరో ఒకరు పోటీ చేస్తారని అంతా భావిస్తున్నారు. లేదా గంటా ఒత్తిడికి చంద్రబాబు తలొగ్గితే గంటానే నేరుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే ఈ భీమిలి నియోజకవర్గం వ్యవహారంలో టీడీపీ అధిష్టానం గుంభనంగా ఉంటోంది. ఇటీవల రెండో జాబితాను టీడీపీ వెలువరించినా సరే భీమిలి ఊసెత్తలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని స్థానాలను ప్రకటించినా భీమిలి పెండింగ్ లోనే ఉంటోంది. దీంతో నియోజకవర్గ ప్రజలతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా భీమిలి అంశం ఉత్కంఠగా మారింది. భీమిలి సీటుపై తెలుగుదేశం పార్టీలో పితలాటకం సాగుతుంటే జనసేన కూడా రంగంలోకి దిగుతోంది. భీమిలి జనసేన పార్టీ సమన్వయకర్తగా పంచకర్ల సందీప్ ఉన్నారు. గత కొన్నాళ్ల క్రితం వరకు భీమిలి టికెట్ కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా జనసేనకో వెళుతుందని, సందీప్ నే బరిలోకి దిగుతున్నారని జనసేన వర్గాలు బలంగా ప్రకటించాయి. అనూహ్యంగా సీట్ల సర్దుబాటులో భీమిలి కీలకంగా మారడంతో జనసేనకు ఛాన్స్ లేనట్లే అని సంకేతాలు కనిపించాయి. ముఖ్యంగా టీడీపీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పట్టు పడుతుండటంతో ఇక జనసేనకు అవకాశం లేదని స్పష్టం తెలియవచ్చింది. అయితే భీమిలి స్థానంపై టీడీపీ గంటా పేరు పెట్టి ఐవీఆర్ ఎస్ సర్వే చేసిందో .. జనసేన వర్గాలు భగ్గుమన్నాయి. కూటమిలో భీమిలి స్థానాన్ని జనసేనకో కేటాయించాలని, అభ్యర్థిగా పంచకర్ల సందీప్ నే బరిలోకి దించాలనంటూ ఆ పార్టీ నాయకులు మీడియా ముందుకు వచ్చారు. నియోజకవర్గంలోని మూడు మండలాల నేతలు, 9 వార్డుల ముఖ్య నాయకులు భీమిలి జనసేనకే ఇవ్వాలంటే పార్టీ అధినేత పవన్ కు విన్నవిస్తూ వ్యాఖ్యానాలు చేసారు. పంచకర్ల సందీప్ అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేసి, పార్టీ కోసం జైలుకు కూడా వెళ్లి వచ్చారని, అలాంటి నేతకు మొండి చేయి చూపితే తప్పుడు సంకేతాలు వెళతాయని పార్టీ అధిష్టానానికి తెలుపుతున్నారు. మరోవైపు సందీప్ కు పవన్ కల్యాణ్ తో అత్యంత సన్నిహితంగా ఉంటారు. కూటమి పొత్త కుదురిన తర్వాత టీడీపీ నేత లోకేశ్ తో పాటుగా అందరితోనూ సమన్వయం చేసుకుంటున్నారు. అవకాశం ఇస్తే ఖచ్చితంగా గెలిచి తీరుతామని సందీప్ వర్గీయులు ధంకా బజాయిస్తున్నారు. అటు టీడీపీ నుంచి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఇటు జనసేన నుంచి పంచకర్ల సందీప్, అటు టీడీపీ అధిష్టానం పరిశీలనలో మరికొందరు నేతలు ఉన్న నేపథ్యంలో భీమిలి టికెట్ ఎవరికిన్నది ఉత్కంఠ రేపుతోంది. చిక్కుముడు లు ఉన్న అనేక నియోజకవర్గాల ఇష్యూలను క్లియర్ చేస్తున్న టీడీపీ భీమిలి విషయంలో మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోలేకపోతోంది. దీంతో రెండు జాబితాలు వచ్చినా సరే భీమిలి ఇంకా పెండింగ్ లో ఉందంటే రాజకీయంగా అధిష్టానం ఎంతటి ఉక్కిరిబిక్కిరి పరిస్థితిని చవిచూస్తోందో అర్థం చేసుకోవచ్చు. అయితే రానున్న రెండు, మూడు రోజుల్లో భీమిలి విషయంలో కూటమి నేతలు కలసి కీలక నిర్ణయం తీసుకుని ఉత్కంఠను ముగిస్తారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అప్పుడు కానీ భీమిలిలో కూటమి బాద్ షా ఎవరో తేలనుంది

## పంచాయతీ డంపింగ్ యార్డ్ లో
## ఫార్మా వ్యర్థాలకు నిప్పు భారీగా ఎగిసిపడిన వ్యర్థ రసాయనాల పొగలు

పరవాడ మార్చి 25 మేజర్ న్యూస్ మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ కి సమీపంలో కొండ ప్రాంతంలో గ్రామానికి చెందిన చెత్తతో సంపద తయారీ కేంద్రం వద్ద ఫార్మా వ్యర్థ రసాయనిక కెమికల్స్ దొంగ చాటుగా యాజమాన్యాలు వాహనాల నుండి తీసుకొచ్చి డ్రమ్ములతో ఇక్కడ వదిలి వేయగా వాటికి నిప్పు అంటుకుని భారీగా వ్యర్థ రసాయన పొగలు పరవాడ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. తీవ్రమైన దుర్గంధంతో వాయు కాలుష్యంతో ఈ ప్రాంతమంతా సోమవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు నిండిపోయింది. తీవ్రమైన వాయు కాలుష్యం కారణంగా వాయువులు పీల్చిన పలువురు అస్వస్థతకు గురయ్యారు. తరచూ ఫార్మా వ్యర్థాలు పరవాడ డంపింగ్ యార్డ్ ,ఏపీఐఐసీ కాళీ స్థలాలలో డంపింగ్ చేయడంతో వాటికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో తీవ్రమైన వాయు కాలుష్యం తరచూ ఈ ప్రాంతంలో ఏర్పడుతూనే ఉంది. ఫార్మా వ్యర్థాలు బయటికి రాకుండా కఠిన చర్యలలో భాగంగా ఫార్మా డెవలపర్ రామ్ ప్రత్యేకమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కాలుష్య కారకాల వేస్ట్ ను జాగ్రత్తగా తరలించేందుకు చర్యలు చేపట్టిన ఇక్కడ మాత్రం అది అమలు కావడం లేదు ఫార్మా వ్యర్థాలకు తరచూ నిప్పు పెట్టడంతో పరవాడ ప్రాంతం తీవ్రమైన వాయు కాలుష్యంతో నిండిపోతుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో తరచూ ఫార్మా పరిశ్రమల వ్యర్థాలు బయట ప్రాంతాల్లో పడవేస్తుండడం ఇక్కడ అలవాటుగా మారింది. ఫార్మా వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో తీవ్రమైన వాయు కాలుష్యం ఏర్పడడంపై సిఐటియు నాయకులు గనిసెట్టి సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర కాలుష్యం చేస్తున్న ఫార్మా యాజమాన్యాలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ,రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కాలుష్యంతో ప్రజల అల్లాడిపోతున్నారని ఇప్పటికే ఫార్మా పరిశ్రమల్లో రసాయనిక వ్యర్థ కెమికల్స్ ను రైతులు పంట పొలాల్లో ఎవరో చూడని సందర్భాల్లో విడిచి పెడుతున్నారని ఆయన అన్నారు .గతంలో కూడా మునగపాక మండలం ఉమ్మలాడలో ఒక ఫార్మా కంపెనీ వ్యర్థ రసాయనాలను రైతు పంట పొలంలో విడిచిపెట్టారని ఈ విధంగా చూస్తే రాంకీ ఏర్పాటు చేస్తున్న చెక్పోస్టులు ఎందుకు పనిచేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాంకీ సెక్యూరిటీ సక్రమంగా లేకపోవడం వల్లనే ఈ విధంగా జరుగుతుందని అన్నారు దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు

# మా తుదిశ్వాస వరకు టిడిపినే 8 వవార్డ్ మెంబర్

## ఓడిపోతామనే భయంతోనే వైసిపి మైండ్ గేమ్ - మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు



చోడవరం, మార్చి 25 ,మేజర్ న్యూస్ - చోడవరం మేజర్ పంచాయతీలో ఎనిమిదో వార్డ్ మెంబర్ బైలపూడి నాగరత్నం, ఆమె భర్త మచ్చి రాజు మాజీ శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు, టిడిపి నాయకుల సమక్షంలో సోమవారం టిడిపి కండువా కప్పుకున్నారు. గత రెండు రోజుల క్రితం వైసీపీ నాయకులు తాను ఇంటి వద్ద లేని సమయంలో తన భర్త మచ్చిరాజును మభ్యపెట్టి వైసీపీ కండువా కప్పి పార్టీ మారినట్లు ప్రచారం చేశారన్నారు. తన తుది శ్వాస విడిచే వరకు పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. కొందరు వైసీపీ నాయకులు మాయ మాటలు చెప్పి తనకు కండువా వేశారని వార్డ్ మెంబర్ భర్త మచ్చి రాజు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఓడి పోతారని భయంతోనే వైసిపి నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని, ఇకనైనా బలవంతంగా ప్రలోభాలు పెట్టే చౌకబారు ప్రయత్నాలు మానుకోవాలన్నారు. టిడిపి విజయం ఖాయం అని దీన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 90 ఎకరాలు విషయంపై
# వీర సైనికులు అర్జీలు స్వీకరణ



భీమునిపట్నం రూరల్, మార్చి 25, మేజర్ న్యూస్ :. జై జవాన్-అరికట్టాలీ అవినీతి నినాదం తో భీమిలి మండలం గుడివాడ శ్రీ హనుమాన్ జంక్షన్ వేదికగా మార్చిలో నాలుగు వారంలు సమావేశాలు ఏర్పాటు చేసామనీ, ఆయా వారంలలో ప్రతిపక్షం గా కొసన రవిశేఖర్, కొయ్య గురయ్యరెడ్డి, చిల్ల దాలయ్య రెడ్డి సమావేశంలు ఏర్పరిచారని, వారు మన వీర సైనికులు భూ వివాదాలు మరియు ఆర్థిక లావాదేవీలు వగైరా సమావేశాలపై ముందుకు వెళ్లేటప్పుడు ఎందుకు సమావేశాలు ఏర్పరచారని చర్చించగా, భిన్నాభి ప్రాయాలు వెలువడటంతో 5వ వారం ఆ ముగ్గురు వివరణ ఇచ్చినా ఒకటే లేదా వారు చేసిన కార్యచరణపై వీర సైనికులుకు మీడియా పరంగా వీలైతే వివరణ ఇవ్వాలని, ఇకపోతే సుమారు 90 ఎకరాలు భూ వివాద సమస్యలపై అర్జీలు ఇవ్వటం జరిగిందని, ఈ సమస్యలపై విచారణ కొన సాగిస్తూ మార్చి 5వ వారం సమావేశం ఏర్పరుస్తామని, సోమవారం జరిగిన సమావేశంలో అల్లూరి ఉత్తరాంధ్ర సైనిక ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సరగడ వెంకట రెడ్డి, ఇ.సి మెంబర్స్ సరగడ వెంకట అప్పారావు, సరగడ హరనాథ్, సరగడ సూరిబాబు, ఆది నారాయణ, శంకర్ (పార్వతీపురం) శ్రీనివాస్ (రాజాం) తదితరలతో సుమారు 30 మంది పాల్గొన్నారనీ, మరియు తౌజండ్ వాలా ఉత్తరాంధ్ర వీర సైనికులు గ్రూపు సభ్యులు పరోక్షంగా మద్దతు తెలిపారనీ, కొసమెరుపు గా ఎస్.ఎస్.టి అసోషియేషన్ చిప్పాడ ప్రెసిడెంట్ సరగడ సూరిబాబు తమ అసోషియేషన్ వీర సైనికులు యొక్క అర్జీలలో సంతకం ద్వారా మా పంచాయితీ బాదితులకు మద్దతుగా ఉంటా మని ప్రకటించారనీ ఉత్తరాంధ్ర సైనికలు ప్రెసిడెంట్ చిల్ల వెంకట రెడ్డి ఒక ప్రకటనలో తెలియ జేసారు.

# ఘనంగా హెూలీ పండుగ



గరుగుబిల్లి, మార్చి 25 ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పాల్గున మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ హెూలీ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఈమేరకు యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. మండల పరిధిలోని గరుగుబిల్లి , రావుపల్లి , ఉల్లిభద్ర, రావివలస, తోటపల్లి, పెద్దూరు, తదితర గ్రామాల్లో హెూలీ పండుగను ఘనంగా నిర్వహిం చారు.

## శ్రీ సీతా రామచంద్ర స్వామి
## విగ్రహ ప్రాణ ప్రతిష్ట



అచ్యుతాపురం మార్చి 26 మేజర్ న్యూస్..అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలోసోమవరం నూతన రామాలయం ప్రారంభోత్సవం అలాగే శ్రీ సీత శ్రీరామచంద్రస్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితోపాటు మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు , ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరావు , ఎలమంచిలి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సమన్వయకర్త రాజన్న సన్యాసినాయుడు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలి రంగనాయకులు ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు వీరందరికీ ఆలయ కమిటీ సభ్యులు ముందుగా కండువాలు వేసి ఆలయంలోకి స్వాగతం పలికారు అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు బయలుపూడి శ్రీరామదాసు, జిల్లా కార్యదర్శి మోటూరి శ్రీవేణి, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొర, ఆడారి వెంకట కృష్ణ అప్పారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కోరుకొండ ప్రసాద్, సరగడం నాగార్జున, రేఖ రాజు, రుత్తల శ్రీను, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారులి

**సీతారాముల వారి ఆలయ ప్రారంభోత్సవం**



.అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామం లో గ్రామపెద్దలు నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) గారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే మరియు తేజ కి వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ ప్రాంగణమంతా శ్రీరామ నామ పఠనంతో మారుమోగింది ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఎలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు భరోసా కల్పించడానికి
# పట్టణ పోలీసుల భారీ కవాతు



నర్సీపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి, మీకు అండగా మేమున్నామంటూ ధైర్యం చెప్పడానికి నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో పట్టణ పోలీసులు సోమవారం భారీ కవాతు నిర్వహించారు. పట్టణ సీఐ కాంతి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సిబ్బంది, ఆర్ పి ఎస్ ఎఫ్ 11 బెటాలియన్ కు చెందిన జవాన్లతో మున్సిపాలిటీలోని పెద్ద బొడ్డేపల్లి, శ్రీకన్య సెంటర్, రామారావుపేట, కొత్తవీధి, కాపువీధి, అబీద్ సెంటర్, ఐదురోడ్లజంక్షన్ మీదుగా బలిఘట్టం వరకు ఈ కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ కాంతి కుమార్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, అదే సమయంలో ప్రజలందరికీ పోలీసుల తరపున భరోసా కల్పించడానికి, కవాతు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధాకర్, ఆర్ పి ఎస్ ఎఫ్ 11వ బెటాలియన్ ఎస్సై హరీష్ చంద్ర, ఏఎస్ఐ వికాస్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరంలో కోడి పందాల
# రాయుళ్లు నలుగురు అరెస్ట్

అచ్యుతాపురం మార్చి 25 మేజర్ న్యూస్... మండలంలో ఎర్రవరం గ్రామంలో ఉన్న కొండ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా కోడి పందాలు నిర్వహిస్తున్నారని స్థానిక ఎస్సై నారాయణ రావు కు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి ఆదివారం కోడి పందాలు పై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నారాయణ రావు తెలిపారు.ఎర్రవరంలో ప్రతి ఆదివారం కోడి పందాలు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడి చేయగా నలుగురును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 15000 వేలు నగదు రెండు మరణించిన కోళ్ళు, ఒకటి దెబ్బ తిన్న కోడిని మొత్తం మూడు కోళ ్ళను స్వాధీనం చేసికొని కోడిపందాలు రాయుళ్లు పై కేసు నమోదు చేశామని ఎస్సై నారాయణ రావు తెలిపారు.

# ఘనంగా హెూలీ పండుగ



నర్సీపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : నర్సీపట్నంలో హెూలీ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తర భారతదేశం నుండి నర్సీపట్నం వచ్చి వ్యాపారంలో స్థిరపడిన మార్వాడీలు రోడ్లపై సందడి చేశారు. ఉదయం నుండే స్థానికులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు ఆధ్వర్యంలో అకాడమీ విద్యార్థులు హెూలీ ఆటపాటలతో హెూరెత్తించారు . ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్స్ సుతాపల్లి శ్రావణ్, సైకాలజిస్ట్ సుమ, కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 15 మద్యం సీసాలు పట్టివేత

చోడవరం, మార్చి 25, మేజర్ న్యూస్ - మండలంలోని గజపతినగరం జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 15 మద్యం సీసాలను చోడవరం పోలీసులు పట్టుకున్నట్లు సి.ఐ , బి.శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు సోమవారం గజపతినగరం జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా జుత్తాడ గ్రామానికి చెందిన శివాల ఆదినారాయణ మద్యం సీసాలతో పెట్టుబడినట్లు తెలిపారు. మద్యం సేసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు

# సూర్య శ్రీకాకుళం

## మండలంలో ఎన్నికల ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్ మనజీర్ జిలానీ

**కొత్తూరు, మార్చి 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో ఎన్నికల ఏర్పాట్లు ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ సోమవారం పరిశీలించారు మారుమూల కొండల్లో గల అడ్డంగి పంచాయితీ కేంద్రంలో ఏర్పాటు చేసిన 271 వ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఎక్కువ శాతం మంది ఓటు హక్కు వినియోగించు కొనే విధంగా మారుమూల గిరిజన గూడలలో ఉన్న వారు తమ ఓటు హక్కు వినియోగించు కోడానికి వాహన సదుపాయం కల్పించాలని రెవిన్యూ అధికారులను సూచించారు ఎన్నికల పట్ల అప్రమత్తగా ఉండాలని రెవిన్యూ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల నిభందనలు ఖచ్చితం అమలు చేయాలని ఆదేశించారు .శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం అంతర్ జిల్లా సరిహద్దు కర్లెమ్మ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.



తనికీల్లో ఏమైనా పట్టుబడితే పోలీసుల తెలియజేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట, పాతపట్నం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం అప్పారావు, తహసీల్దార్ యం వి వి ప్రసాద్, ఇ ఓ పి ఆర్ డి కృష్ణారావు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యం ఏ అహమ్మద్ రెవిన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రమణమూర్తి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక



**నరసన్నపేట, మార్చి 25, మేజర్‌న్యూస్:** కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన జలుమూరు మండలంశ్రీముఖలింగం వార్డు సభ్యులు జలుమూరు జగదీశ్వర రావు, కరకవలస వైయస్సార్ నాయుకుడు బొంగు వెంకన్న. తెలుగుదేశం పార్టీఆశయాలునచ్చి, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు రమణమూర్తి గెలుపుకు సహకరించేందుకు టిడిపిలో చేరినట్లు తెలియజేసిన ఇరువురు నేతలు.వీరిని పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన సీనియర్ నాయకులు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి.ఈ కార్యక్రమంలోటీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతో అభివృద్ధ

### సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, మార్చి 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అక్కివలస, శివరాంపురం, మాకివలస, వడ్డీనవలస తదితర గ్రామాల్లో బాబు సూపర్ సిక్స్ రిజిస్ట్రేషన్లు 129 కుటంబాలకు స్వయంగా రిజిస్ట్రేషన్ లు చేయటమే కాకుండా పథకాలు పై అవగాహనా కల్పించటం జరిగిందని సారకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా కత్తిరి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మహిళల అత్యాచారాలు, దోచుకో... దాచుకో అన్నట్టుగా నియంత పాలన జరిగిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేయడమే కాకుండా మూడుముక్కలాట పేరుతో రాజధాని ఎక్కడో ఒక్కరికి కూడా అర్థం కావడం లేదన్నారు. విశాఖలోని రుషికొండను బోడిగుండు చేసి వేల కోట్ల రూపాయలతో విలాసవంతమైన భవనాలు కట్టుకున్న జగన్ పేదవాడు ఎలా అవుతాడన్నారు.నరసన్నపేట అసెంబ్లీ మరియు శ్రీకాకుళం పార్లమెంట్ గెలవనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. గతంలో కొన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన మాదిరిగానే రేపటి ఎన్నికల తరువాత ఇప్పుడు హామీ ఇస్తున్న ప్రతి పథకాన్ని అమలు చేసి తీరుతామన్నారు. మరో నాలుగు రోజుల్లో రైతుల కు ఉపయోగపడే పథకాలు, సంక్షేమం, విద్య, వైద్యంపై మరో మేనిఫెస్టోను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాము వెంకటసురాయణ, జుత్తు నారాయణరావు తదితరులు పాల్గున్నారు.

### బడుగులను బలి తీసుకోవడమేనా

## సామజిక న్యాయం

### టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, మార్చి 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదుఅని అన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరం అని. సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో ప్రజలు అందరూ అర్థం చేసుకోవచ్చు.వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేస్తున్నారు. వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలే పోయింది. సొంత భూమిని న్యాయం చేయలేదనే ఆవేదనతో పాల సుబ్బా రావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు చూస్తున్నారు అని వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయం అని రమణమూర్తి అన్నారు. ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నింది తుల పై కఠిన చర్యలు తీసుకోవాలి. పాల సుబ్బారెడీ కుటుంబానికి ప్రగడ సాను భూతి తెలుపుతూ కొవ్వొత్తులతో నిరసన తెలియజేసిన తెలుగుదేశం నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ ,కత్తిరి వెంకటరమణ, మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, వెలమల రాజేంద్ర నాయుడు, గొద్దు చిట్టిబాబు, బైరి భాస్కర్ రావు, కరుకోలా రమేష్, రోనాంకి కృష్ణం నాయుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మీ అందరి సహకారంతో ముందుకు

### : మాజీ ఎం ఎల్ ఎ లక్ష్మిదేవి

**శ్రీకాకుళం, మార్చి 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ సంబంధించి 50 డివిజన్ లు ఇంచార్జిలతో మరియు నగరానికి సంబంధించి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి.శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి ఇన్చార్జిగా నియమించిన మాజీ శాసన సభ్యురాలు లక్ష్మీదేవి నాయకత్వంలో పార్టీ ఆశయాలను ప్రతిబింబించే విధంగా క్రమశిక్షణతో గత ఐదు సంవత్సరాలు నడుచుకున్నామని వివరించారు. అయితే గత రెండు సంవత్స రాల నుంచి మాకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు సహకారం ఉందని చెప్పుకుంటూ పార్టీలో కొందరు మనందరిపై తిరుగుబాటు చర్యలు చేయడం ప్రజలందరికీ తెలుసు ఇది దాయలేని నిజమని స్పష్టం చేశారు. ఇంఛార్జి గా లక్ష్మీదేవి ఈ విషయంలో పరిస్థితులు చక్కదిద్దమని అనేకమార్లు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు



తీసుకోకుండా, మనందరికీ ఆశా భంగం గానే మిగిల్చారని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీని రెండు గ్రూపులుగా విడదీసినటువంటి నాయకుడిపై క్రమశిక్షణ చర్యలు లేకుండా బహుమతులుగా ఈ రకంగా సీటు ఇవ్వడం తీవ్ర నిరాశకు గురి చేసిందని వివరించారు. ఈ విషయంలో మేము ఏ చర్య తీసుకోలేకుండా పోయే సందర్భంలో పార్టీ అధినాయకత్వం కలుగజేసుకుని ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలని చెప్పారు. ఇదే విషయాన్ని మేము అందరం దపా, దపా లుగా తెలియజేస్తున్నాని, అయితే మేము ఏనాడు కూడా ఆశయం కోసమే పనిచేసామే తప్ప, ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవడానికి పనిచేయలేదని వివరించారు.

## అక్రమ రవాణాలను అరికడతాం

### - హెల్మెట్ తో ప్రాణాలు పదిలం
### - వన్ టౌన్ ఎస్.ఐ బలివాడ. గణేష్




**శ్రీకాకుళం, మార్చి 25, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక సూచనలమేరకు, రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ముఖ్య కూడాలిలో వాహనాల రాకపోకలను పరిశీలిస్తున్నామని, అక్రమ రవాణాలను అరికట్టెందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఈ రోజు స్థానిక ఎనభై అడుగుల కూడాలిలో ఉదయం నిర్వహించిన తనికీలలో భాగంగా వన్ టౌన్ ఎస్.ఐ బలివాడ. గణేష్ అన్నారు. అలాగే వాహనాలతో పాటుగా అన్ని ధ్రువపత్రాలను ఉంచుకొని సంబంధిత అధికారులకు సహకరించాలన్నారు. హెల్మెట్ లేకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలు, తీవ్ర గాయాలైన సందర్భాలు మనకు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని, హెల్మెట్ తో మన ప్రాణాలు పదిలమన్నారు. లీస్ అధికారులు చెబుతున్నప్పటికీ, గమ్యాన్ని త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని మరచిపోతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ శాఖ సైతం హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సులు కల్పించటం హర్షణీయమని, ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు.

# ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

## టిడిపి, జనసేన, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి

**సాలూరు, మార్చి 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని టిడిపి జనసేన ఎన్ డి ఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. సాలూరు పట్టణంలో సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయ కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిటీ ఇన్చార్జిలతో సమావేశం చేశారు. ఈ సమావేశంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని అలాగే ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో మరియు వార్డుల్లో పార్టీ గెలుపుకు కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని



తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలను నెరవేరుస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, ఎన్నికలకు సిద్ధం అవ్వాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం ఆమె చేశారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో పాచిపెంట టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు, సాలూరు పట్టణ అధ్యక్షులు నిమ్మాది చిట్టి, మక్కువ మండల టిడిపి అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రాస్ ప్రోగ్రాం సామాగ్రి మాయం..?

### - వేలంపాట వేయకముందే అమ్మకాలు సిబ్బంది చేతివాటం
### - ప్రభుత్వ ఆదాయానికి గండి
### - బాధ్యులపై చర్య తప్పదు... ఎంపీడీవో

**పార్వతిపురం రూరల్, మార్చి 25, మేజర్‌న్యూస్:** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన క్రాస్ ప్రోగ్రాంలోని విలువైన సామాగ్రి విడిభాగాలు మాయమవుతున్నాయి...? దీనికి ప్రధాన కారణం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేనప్పుడు కిందిస్థాయి సిబ్బంది వారి వారి చేతివాటాన్ని చూపి విలువైన బోర్ విడిభాగాలను మాయం చేస్తున్నారు. అంతే కాకుండా వీటిని విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్ లోని పాత ఇనప దుకాణాల్లో విక్రయించి జేబులో నింపుకుంటున్నారు. దీంతో క్రాస్ ప్రోగ్రాంలో తీసిన పాత సామాగ్రిని బహిరంగ మార్కెట్లో వాస్తవానికి వేలంపాట వేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూరేలా చూడాలి గానీ అటువంటి సామాగ్రిను కేవలం పర్యవేక్షణ లోపం మూలంగానే మాయమవుతున్న అని పలువురు అంటున్నారు. వాస్తవానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓ అటెండర్ తో పాటు ఆయనకు మరో వాహనచోధకుడు తోడై విలువైన చేతి బోర్ హ్యాండిల్ రెండు మరికొన్ని విడిభాగాలను సోమవారం అదృశ్యం చేశారు. వీటిని కార్యాలయానికి సమీపంలో కోర్టు ఎదురుగా ఉన్న ఓ పాత ఇనుప దుకాణానికి యజమానికి వికరించి ఆయన దగ్గర నుంచి వెయ్యి రూపాయలు తీసుకున్నారు. అప్పటికి దుకాణ యజమాని ప్రభుత్వం యొక్క సామాగ్రిగా గుర్తించినప్పటికీ మాయం



చేసిన ఇద్దరు ఉద్యోగులు ఆయనకు ధైర్యం చెబుతున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడన్న చందంగా కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహించి, ప్రభుత్వం నుంచి వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్న వీరే... ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే పలువురు వీరి నిర్వాకం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు .ఏదేమైనా ఈ విషయంలో ఎంపీడీవో జావేద్ వివరణ కోరగా ప్రస్తుతం మండలంలో క్రాస్ ప్రోగ్రాం జరుగుతుందని, తొలగించిన విడిభాగాలను రికార్డులు నమోదు చేసి భద్రపరుస్తున్నామని అందులో ఏమైనా సామాగ్రి అదృశ్యమైతే తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన నీలవడి

## అగ్ని గంగమ్మ దర్శనంకు బారులు తీరిన భక్తులు

**పార్వతిపురం రూరల్, మార్చి 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామమైన బందుగాం బ్లాక్ నిలబడి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ అగ్ని గంగమ్మ జాతర మహోత్సవాలు లో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజులు పాటు అగ్ని గంగమ్మ జాతర జరుగుతుంది. సోమవారం ఒరిస్సా తో పాటు ఆంధ్ర రాష్ట్రం నుంచి వివిధ గ్రామాల ప్రజలు అమ్మవారి దర్శనం కోసం గంటల కొలది ఎండలో నిరీక్షించి అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు.. పిలిస్తే పలికే ఇలావేల్పుగా నీలా వాడి అగ్నిగంగా అమ్మవారికి ప్రత్యేక గుర్తింపు. ఇరు రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరుగుతాయి. ఒరిస్సా రాష్ట్రంలో వెలుస్తున్నప్పటికీ ఈ అగ్నిగంగ అమ్మవారి నీ దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆంధ్ర రాష్ట్రం నుంచి భక్తులు తరలి వెళ్తుంటారు. ఎందుకు సంబంధించి ఇప్పటికే ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయగా, జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం నుంచి మూడు రోజులు పాటు అమ్మవారి ఘటాలను ఊరేగించి, మంగళవారం మల్లెలు (అగ్నిగుండం) తొక్కడం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా నీలావడి గ్రామం విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏడది లక్షల మంది



భక్తజనం అమ్మవారిని దర్శించుకొని వారి వారి మొక్కులను తీర్చుకుంటారు. ప్రధానంగా ఈ జాతరలో ఒరిస్సా రాష్ట్రం తో పాటు మన రాష్ట్రానికి చెందిన మారుమూల గ్రామాల ప్రజల సైతం తరలి వెళ్తుంటారు. అగ్రి గంగమ్మ జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉండడం ఈ యాత్రకు వస్తానని ప్రార్థిస్తే తప్పక అమ్మవారిని దర్శించుకోవాలన్నది ఆచారంగా వస్తుంది.ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఇప్పటికే ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ అంచనాలు వేస్తుంది. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఆలయ కమిటీ ఎక్కడికి అక్కడ మంచినీరు, మజ్జిగలను పంపిణీ చేస్తుంది. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా గర్భిణీలు, వృద్ధులకు అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# 17వ సూర్య పార్వతీపురం

## ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు



**పార్వతిపురం రూరల్, మార్చి 25, మేజర్‌న్యూస్:** హరిహర పుత్రుడు, శ్రీ ధర్మశాస్త్ర, ఉత్తరా నక్షత్ర లో జన్మించిన 18 మెట్ల అధినేత శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. స్థానిక దుర్గ చెట్టు ఆలయంలో వెలిసి ఉన్నటువంటి అయ్యప్పలయంలో సోమవారం జన్మదిన వేడుకలు ప్రముఖ వేద పండితులు నాడీ జ్యోతిష్యులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మ వ్యాధి పర్యవేక్షణలో జరిగాయి. ఈ సందర్భంగా మూలవిరాట్ అయిన అయ్యప్ప పంచలోహ విగ్రహానికి ప్రత్యేకంగా పాలు, పెరుగు ,తేనె, భస్మం, పంచామృతాలు, పోలార్చన అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారికి నెయ్యభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి అలంకార ప్రియుడిగా అయ్యప్పను తీర్చిదిద్దారు. పడి పూజ చేసి శరణు ఘోష నిర్వహిస్తూ పూజలు పూర్తిచేసి తీర్థప్రసాదాలకు అయ్యప్ప భక్తులకు పంపిణీ చేశారు. ఈ జన్మదినం వేడుకల్లో అనేకమంది అయ్యప్ప స్వామి భక్తులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## అధికార వైకాపా అరాచకాలను తిప్పి కొట్టండి

### - చంద్రబాబు విజన్ పాలనకు మద్దతు పలకండి
### - తెదేపా అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర



**పార్వతిపురం, మార్చి 25, మేజర్‌న్యూస్:** అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలు అరాచక పాలనను తిప్పి కొట్టి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమికి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి కూటమి అభ్యర్థిగా పార్వతీపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బోనెల విజయ్ చంద్ర అనుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. సోమవారం హెూలీ రోజు సందర్భంగా దాని మూల ఉద్దేశం అయినా చెడుపై మంచి గెలవాలి అన్న నినాదాన్ని ప్రజలంతా నమ్ముకొని వైకాపాలన చెడుపై తెదేపా గెలుపును కోరాలని హెూలీ సంబరంలో యువతతో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. పట్టణంలోని ఏడవ వార్డు పరిధిలో గల గెదపు కాలనీ కొత్తవలస ప్రాంతంలో నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఇంటింటా వెళ్లి చంద్రబాబు అధికారంలోకి వస్తే అమలులోకి తీసుకురానున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలను గడపగడప కుటుంబాలకు వివరించి మద్దతు కోరడం కనిపించింది. జగన్ పాలంలో అన్ని వర్గాలకు అన్యాయం తప్ప జరిగిన మేలు ఏమీ లేదని మరో మారు మాయమాటలు నమ్మి అవకాశం ఇస్తే రాష్ట్ర అధోగతి పాలు అవుతుందని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర అభివృద్ధికి భావితరాల భవిష్యత్తుకు సంక్షేమ పథకాల సుస్థిర ప్రయోజనానికి తెలుగుదేశం కూటమికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశ్చర్య దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ కౌన్సిల్ సభ్యులు కోరాడ నారాయణరావు పార్టీ పట్టణ చైర్మన్ మజ్జి వెంకటేష్ నాయకులు కార్యకర్తలు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా

## చక్ర తీర్థోత్సవం, అన్న కుటోత్సవం



భీమునిపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : స్థానిక కృష్ణా కోలనీ కొండ మీద గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లోవార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నెల్లిమర్ల సూర్యనారాయణ బ్రదర్ అండ్ సన్స్ ఆర్థిక సాయం తో సుప్రభాత సేవ, కొట్నాల ఉత్సవం, 11.30 గంటలకు సాగర సంగం నందు చక్ర తీర్థోత్సవం ఆలయ అర్చకులు జి. వి.ఆ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం అన్న కొటత్సవం నకు నెల్లిమర్ల పై తన్య చిన్న స్వామి హాజరై భక్తి ప్రవచనాలు చెప్పిరి. ఈ కార్యక్రమం లో గాదు అప్పలనాయుడు, మణికంఠ నాగరాజు, శ్రీనివాస్, శ్రీరాంచంద్ర మూర్తి, ఎం.సత్యానందం, ఆర్. వి. అప్పలనరసయ్య, కె.ముత్యాలరావు, కె . సన్ని బాబు, ఎమ్.. శంకర్, జి. ఆనంద్, హెచ్ . హరి, కె. అప్పన్న, వి. కొండబాబు, బి. బాలాజీ, కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో రాష్ట్రానికి మరింత మంచి జరిగాలి.

## జగనన్నను మళ్ళీ సీఎమ్ చేయాలి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలి - ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్

అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి మండలంలో గల కొండుపాలెం, చేసుల అగ్రహారం గ్రామాలలో అనకాపల్లి నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ గడపగడపకు వెళ్లి రానున్న రోజుల్లో జరగబోయే ఎలక్షన్లలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి





చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రానున్న రోజుల్లో ఇంకా మంచి జరగాలనుకుంటే జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి పలక రవి, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద్, సింహాచలం బోర్డ్ డైరెక్టర్ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్రెపల్లి శోభ, నీలకంఠ సంతోషి లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గనిరెడ్డి శ్రీరామ్ , ఉపసర్పంచ్ గనిరెడ్డి బుజ్జి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, సూరిబాబు, ప్రసాద్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ప్రయాణికులతో ఆటలాడుతున్న రైల్వే శాఖ

**లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**

అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రం నుండి ప్రతిరోజూ ఉదయం విశాఖపట్నం వెళ్లి వచ్చే సుమారు ఐదు వేల మంది రైల్వే ప్రయాణికులకు సమయానికి రైళ్ళు లేక తగిన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడానికి రైల్వే అధికారులకు సమయం లేదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు. సోమవారం అనకాపల్లి జేనసేన పార్టీ కార్యాలయంలో రైల్వే డిఆర్ఎమ్, జీఎం కి రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు అనకాపల్లి నుండి ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, చిల్లర వర్తకులు, సాధారణ ప్రయాణికులు విశాఖపట్నం వెళ్ళి రావడానికి పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ రైల్వే డిఆర్ఎమ్, జీఎంలకు లేఖ రాసానని తెలిపారు. గడచిన రెండు నెలలుగా గుంటూరు, రాయగడ, మచిలీపట్నం, ఎక్స్ప్రెస్ లు, విశాఖపట్నం కాకినాడ పోర్ట్ ఎక్స్ప్రెస్ క్యాన్సిల్ చేసారని, నాందేడ్ ఎక్స్ప్రెస్ ని అనకాపల్లి లో ఆపరని, కాచిగూడ ట్రైన్ లో ఎవ్వరిని ఎక్కనివ్వరని, విశాఖపట్నం - రాజమండ్రి ఎప్పుడూ లేటేనని చాలా ట్రైన్లకు ఉన్న జనరల్ బోగీలు



తగ్గించేసారని, రైల్వే ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని భీశెట్టి అన్నారు. ,పేరుకే అనకాపల్లిని జిల్లాగా ప్రకటించినా జిల్లా కి సరిపోయే మౌలిక సదుపాయాలు లేవని, రైల్వే స్టేషన్ పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. రైల్వే అధికారులు వెంటనే ప్రయాణికుల సమస్యల పై స్పందించకపోతే సమస్య ను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కొలసాని రమణ, అన్నం వెంకటరావు, కనుబుడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఉదయం 6:00 గంటల నుండి అయ్యప్ప దేవాలయంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు,మరియు అయ్యప్ప ధ్యాన మందిరం లో స్వామి వారికి పుష్పాలతో అలంకరన దర్శనం అనంతరం ప్రసాదాల వితరణ జరిగాయి. ఈ పుట్టిన రోజు కార్యక్రమం భీమిలి తీరంలో మొట్టమొదటి సారిగా చెయ్యడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన దగ్గర్నుంచి అద్భుతంగా అయ్యప్ప ధ్యాన పునః నిర్మాణం మరియు అన్నదాన కార్యక్రమం మరియు మకర జ్యోతి దర్శనం పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం శివరాత్రి శుభ సందర్భంగా స్నానం ఆచరించిన సుమారు పదివేల భక్తులకు ప్రసాదాలు పంపిణీ నేడు అయ్యప్ప స్వామి పుట్టిన రోజు అద్భుతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను భక్తులు దాతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్మినేని ఎర్రునాయుడు, ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు, కోశాధికారి పిల్లి శ్రీను, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, ముఖ్య సలహా దారుడు గుగ్గిళ్ళ సాయి, పండితులు సుసరావు మాధవ శాస్త్రి, మోహన్, ముత్యాల రావు, దూడి.మహేష్, సత్యనారాయణ, నల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల విస్తృత స్థాయి వైస్సార్ సిపీ

# కేడర్ సమావేశంలో పాల్గొన్నా... మంత్రి బొత్స



కొత్తవలస నాయకులు కార్యకర్తలు ఒక తాటిపై నిలబడి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారంజరిగిన కొత్తవలస మండల విస్తృత స్థాయి కేడర్ సమావేశంలో విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ తో కలిసి ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ఒక తాటిపై నిలబడి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు రానున్నా సార్వత్రిక ఎన్నికలలో మీ అందరు కలసి కట్టుగా పని చేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా నన్ను మీ అందరికీ నిరంతరము ఎస్.కోట నియోజక వర్గంలో అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నన్ను గెలిపించడానికి, మరియు గత 25 సంవత్సరాలుగా శృంగవరపుకోట నియోజకవర్గము కేడర్ కి సహాయం చేస్తున్నా బొత్స కుటుంబం యొక్క రుణం ఋణం తీర్చుకోవలసిన సమయం వచ్చింది. డా. శ్రీమతి బొత్స ఝాన్సీ లక్ష్మి గారు - విశాఖ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు కాబట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అందరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి అని కోరారు. రాబోయే ఎన్నికలలో ఓటర్లుని పోలింగ్ బూత్ కి తీసుకుని వెళ్లి ఓటు వేయంచాలిసిన బాధ్యత మన అందరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే % డ% నియోజకవర్గము పరిశీలకులు తైనాల విజయ్ కుమారు గారు , మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి గారు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబుగారు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, నియోజకవర్గ ములో ఉన్న వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు, స్టేట్ డైరెక్టర్లు, %ఫీరా% లు, %భాజ%లు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ మండల ఇంచార్జిలు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎస్.కోట మండలంలో ఉన్న ముఖ్యనా యకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచి వాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఉదయం 6:00 గంటల నుండి అయ్యప్ప దేవాలయంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు,మరియు అయ్యప్ప ధ్యాన మందిరం లో స్వామి వారికి పుష్పాలతో అలంకరన దర్శనం అనంతరం ప్రసాదాల వితరణ జరిగాయి. ఈ పుట్టిన రోజు కార్యక్రమం భీమిలి తీరంలో మొట్టమొదటి సారిగా చెయ్యడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన దగ్గర్నుంచి అద్భుతంగా అయ్యప్ప ధ్యాన పునః నిర్మాణం మరియు అన్నదాన కార్యక్రమం మరియు మకర జ్యోతి దర్శనం పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం శివరాత్రి శుభ సందర్భంగా స్నానం ఆచరించిన సుమారు పదివేల భక్తులకు ప్రసాదాలు పంపిణీ నేడు అయ్యప్ప స్వామి పుట్టిన రోజు అద్భుతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను భక్తులు దాతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్మినేని ఎర్రునాయుడు, ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు, కోశాధికారి పిల్లి శ్రీను, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, ముఖ్య సలహాదారుడు గుగ్గిళ్ళ సాయి, పండితులు సుసరావు మాధవ శాస్త్రి, మోహన్, ముత్యాల రావు, దూడి.మహేష్, సత్యనారాయణ, నల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసింది



నర్సీపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : గ్రామాల్లో, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. సోమవారం నాతవరం మండలం పి జగ్గంపేట గ్రామంలో పర్యటించారు. మహిళలు మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. గడపగడపనూ ఆయన సందర్శించి ఈ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ కుటుంబానికి చేసిన మేలును వివరించారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మీ కుటుంబానికి మేలు జరిగితేనే మరలా మమ్మల్ని ఆశీర్వదించండన్నారు.

## ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు.గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి దానికి అనుబంధంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఓట్లకోసం గ్రామాల్లో తిరుగుతారని, వారిని నమ్మవద్దని, జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను పీల్చి పిప్పిచేసిన సంగతి రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వానికి, లబ్ధిదారునికి మధ్యలో దళారీలు లేరని, నేరుగా మహిళల ఖాతాల్లో సొమ్ము జమ చేశారన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం బాగుపడాలంటే వైయస్సార్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంలో వైసీపీ పార్టీకి ఓటు వేసి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని గ్రామ మహిళలు చెప్పడం విశేషం. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం వైసిపి పార్టీ నాయకులు, పి జగ్గంపేట కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంగలపూడి అనితను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



పాయకరావుపేట మార్చి 25 మేజర్ న్యూస్:పాయకరావుపేట టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను కోరారు.ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని 6వ వార్డు పట్టుశాలిల వీధిలో పర్యటించిన ఆయన ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లా విలియం కేరి,జూరెడ్డి ప్రసాద్,గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గ్యాస్ మేనేజర్, గ్యాస్ డీలవం ˘ డ్రైవరు ను విధులనుండి మార్పు విచారణకు ఆదేశం



పాడేరు,మర్చి 25,మేజర్ న్యూస్ :ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుపుతున్న గ్యాస్ ఏజెన్సీ నందు సిబ్బంది లబ్దిదారుల నుండి ప్రతి సిలెండర్ పైన రూ 1000/- నుండి రూ 2000/- వరకు వసూలు చేస్తున్నట్లుగా మరియు రిటైర్డ్ అయిన డ్రైవరు ను ఇంకా కంటిన్యూ చేస్తున్నట్లుగా సోషల్ మీడియాలో వార్తా రావడం పైన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ స్పందించి, తక్షణమే గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ను మరియు గ్యాస్ డీలవర్ వ్యాన్ డ్రైవరును అక్కడ నుండి తప్పించి, వేరే సిబ్బందికి బాధ్యతలు అప్పగించవలసినదిగా ఆదేశించారు.దీనిపైన పూర్తిగా విచారణ జరిపి రిపోర్ట్ ను సమర్పించవలసిందిగా ఎస్ డి సి (ట్రైబల్ వెల్ఫర్ ), పాడేరు వారిని విచారణాధికారిగా నియమిస్తు ఆదేశించారు.ఆదేవిధ%శీ%గా ఐ టి డి ఏ లో మినిమం టైమ్ స్కేలు లో పని చేస్తూ వయస్సు 60 సంవత్సరాలు పూర్తి అయిన మొత్తం ముగ్గురు సిబ్బంది విషయం పైన 62 సంవత్సరాల వరకు కంటిన్యూ చేయాలా లేదా అనే క్లారిటీ కోసం డైరెక్టర్, గిరిజన సంక్షేమ అధికారి, విజయవాడ వారికి లేఖ వ్రాయడం జరిగిందని, వారినుండి వచ్చిన ఆదేశముల ప్రకారం తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందని మీడియా కు తెలిపారు.

## గెలిపే లక్ష్యంగాప్రచారంలో దూసుకుపోతున్న అవంతి

అనందపురం,మార్చి 25 మేజర్ న్యూస్ ఆనందపురం మండలంలో సోమవారం 8వ రోజులో భాగంగా శాసనసభ్యులు అవంతి శ్రీను గిడిజాల ముచ్చర్ల గ్రామాల్లో ప్రచారం లో పాల్గొన్నారు, గిడిజాల పంచాయతీ పరిధిలో వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను ఆధ్వర్యంలో శాసనసభ్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రచారాన్ని జోరుగా సాగించి గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేద ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందరికీ అదే విధంగా లబ్ధిదారులకు పథకాల గురించి వివరించారు, అలాగే రానున్న ఎన్నికల్లో వైకాపా కు, ఓటు వేసి గెలిపించమని మరల భీమిలిలో రెండోసారి అవకాశం ఇవ్వమని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్లు , సర్పంచులు ఎంపీటీసీలు కన్వీనర్లు గ్రూహ సారథులు పాల్గొన్నారు

# ఎన్నికల మేనిపెస్టోలో షుగర్ ఫ్యాక్టరీ అంశం చేర్చాలి



యస్ రాయవరం.....మేజర్ న్యూస్ .......మార్చి 25........రానున్న అసెంబ్లీ ఎన్నికల మేనిపెస్టోలో ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ తెరచే విధంగా రాజకీయపక్షాలు తమ మేనిపెస్టోలో చేర్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యమ్ అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం దార్లపూడిలోని ఫ్యాక్టరీ ఆవరణ వద్ద రైతులు మరియు కార్మిక సంఘ నాయకులతోఈ మేరకు నినాదాలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వం 1932 లో సహకార రంగంలో దేశంలోనే ప్రారంభించిన మొట్టమొదటి సహకార చక్కెర కర్మాగారమన్నారు. ఎంతో ఘనచరిత కలిగిన ఈ ఫ్యాక్టరీని నమ్ముకుని మూడు నియోజక వర్గాలైన నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలిలో వేలాది రైతు కుటుంబాలు బ్రతికేవన్నారు. వందలాది మంది కార్మికులు జీవనోపాధి పొందేవారన్నారు. సుమారు ముప్ఫై వేల ఎకరాలలో చెరకు నాటడం ద్వారా రైతాంగంతో పాటు, వ్యవసాయ కూలీల కుటుంబాలు జీవనం సాగించేవన్నారు. సహకార రంగంలో ఎంతో ప్రతిభ చూపి, ఎన్నో అవార్డులు పొంది, ఎంతోమందికి జీవనాధారమైన ఫ్యాక్టరీ మూతపడడం ప్రభుత్వాల చేతగానితనానికి నిదర్శనమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాక్టరి తెరచే అంశాన్ని తమ తమ మేనిపెస్టోలో పెట్టి రైతాంగానికి, కార్మికులకు ఫ్యాక్టరీపై ఆధారపడి జీవిస్తున్న అందరికీ న్యాయం చేకూర్చేదిశగా పార్టీలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్య!!కా!!సంఘం జిల్లా అధ్యక్షుడు యమ్ సత్యన్నారాయణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు కర్రి సుబ్బాజీ, యూనియన్ నాయకులు జి గోవిందరావు, కె సత్యన్నారాయణ, కె నారాయణరావు, కార్మికులు కె రమణ,ఏ నారాయణమూర్తి, ఏ యస్ ఎన్ రాజు కె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దయాళ్ నగర్ స్వర్ణ నూకాంబిక సారి ఊరేగింపు



గాజువాక ,మార్చి 25, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 74 వ వార్డు దయాళ్ నగర్ క్వారీ రోడ్డులో వెలసిన స్వర్ణ నూకాంబిక 13 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారి సారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మహిళలు తీసుకొచ్చిన అయా పిండి వంటలను దయాళ్ నగర్ పురా వీధులలో ఊరేగించారు. ఈ సారి ఊరేగింపులో సుమారు ఐదు వందల మంది మహిళలు పాల్గొని అమ్మవారికి సారినీ అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తదితరలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు చోడవరం గిఫ్ట్‌గా ఇద్దాం

### కూటమి సభ్యులు ప్రతిన

రావికమతం మార్చి 25 మేజర్ న్యూస్: చోడవరం నియోజకవర్గాన్ని చంద్రబాబుకు గిఫ్టుగా ఇద్దామని కూటమి సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. చోడవరం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త పివీఎస్ఎన్ రాజు స్వగృహం కొత్తకోటలో సోమవారం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చోడవరం టిడిపి అభ్యర్థి కే ఎస్ ఎన్ రాజు, జనసేన సమన్వయకర్త పి వి ఎస్ ఎన్ రాజు, టిడిపి సమన్వయకర్త బత్తుల తాతయ్య బాబు, టిడిపి రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి గూనురు మల్లు నాయుడు, నియోజకవర్గ అబ్జర్వర్ మూర్తి యాదవ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామ్మూర్తి నాలుగు మండలాలకు చెందిన టిడిపి జనసేన బిజెపి మండల అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలలో సమిష్టిగా కూటమి సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేసి టిడిపి అభ్యర్థి రాజు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ప్రతిజ్ఞ చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయడంతో పాటు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచక పాలన, నియంతృత్వ పోకడ, ప్రశ్నించే వారిని కేసులు బనాయించడం పై ప్రజలకు, ఓటర్లకు వివరించగలిగితే టిడిపి విజయం ఖాయమని కేఎస్ఎన్ రాజు కార్యకర్తలుకు సూచించారు. ముఖ్యంగా బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని తెలియజేశారు.

## సీఎం రమేష్ పోటీ - బిజెపి శ్రేణులులో ఉత్సాహం

రావికమతం మార్చి 25 మేజర్ న్యూస్: అనకాపల్లి ఎంపీ గా సీఎం రమేష్ పోటీ ఖరారు కావడంతో మండల బిజెపి శ్రేణులులో ఉత్సాహం పెరిగింది. కూటమి ఉమ్మడి అభ్యర్థిగా అనకాపల్లి పార్లమెంట్ నుంచి సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని ప్రకటన వెలువడగనే బిజెపి కార్యకర్తలలో ఒక్కసారిగా ఉత్సాహం పొంగిపొర్లింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి రెండు దశాబ్దాలుగా బిజెపిలో కొనసాగుతున్న కరుడు కట్టిన కార్యకర్తలు మండలంలో ఉన్నారు. కేంద్రం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉజ్వల ,జలజీవన్ మిషన్, ఉచిత బియ్యం పంపిణీ, తదితర పథకాలు ప్రచారం చేస్తున్నప్పటికీ ఈ పథకాలన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి వెళ్లిపోతున్నాయి. ఫలితంగా బిజెపి కార్యకర్తలు ఢీలా పడుతున్నారు. చోడవరం నియోజకవర్గం నుంచి 1983లో ఏ ఆర్ జె శర్మ,19 94 లో టి ఈశ్వరరావు, 2009లో విస్సరపు సోమేశ్వరరావు, 2019లో మోల్లి వెంకటరమణ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసినప్పటికీ టిడిపి, కాంగ్రెస్, వైఎస్ఆర్సిపి, హోవాలో ఉనికి కోల్పోయారు. ఈ నాలుగు ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకు వరుసగా 1894,2459,1270,625 ఓట్లు మాత్రమే పోలయ్యి డిపాజిట్లు కోల్పోయారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ పొత్తులో ఉన్నందున బిజెపికి మెరుగైన ఫలితాలు వస్తాయని బిజెపి కార్యకర్తలు గంపెడు ఆశతో ఉన్నారు. అనకాపల్లి ఎంపీగా సీఎం రమేష్ అధికారం చేపడితే భవిష్యత్తులో అభివృద్ధి పనుల్లో కూడ తమ సూచనలు పరిగణలోకి తీసుకుంటారని మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల్లా రాజేశ్వరరావు తదితరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



భీమునిపట్నం, మార్చి 25, మేజర్ న్యూస్ : గత నెల పదవ తారీఖున భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని, కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో కంటి అద్దాలు అవసరమైన నూట నాలుగు మందికి సోమవారం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు, ప్రముఖ వైద్యులు ఎన్.ఎల్. రావు మాట్లాడుతూ తమ సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకి ఆక్సిజన్ అందించడంతో మొదలైన భీమిలి నీడి వెల్ఫేర్ సంస్థ, ఆ తరువాత కూడా రక్త దాన శిబిరాలు, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతోందని, ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామని వారు తెలియజేశారు. తరువాత పాల్గొన్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ, శ్రీనివాస రెడ్డి వెంపాడ, సతీష్ వాండ్రాసి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# 17 సూర్య విజయనగరం

## 20 యాదవ కుటుంబాలు వైఎస్సార్ సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలం నెమలాం గ్రామం నుండి 20 యాదవ కుటుంబస్తులు నెమలాం గ్రామం సీనియర్ నాయకులు బండాపు.శివుడు ఆధ్వర్యంలో సోమవారం బొబ్బిలి కోటలోకి వచ్చి గౌరవ బొబ్బిలి నియోజకవర్గం ఉమ్మడి కన్వీనర్ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరికీ గౌరవ బేబినాయన తెలుగుదేశంపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరినటువంటి వారిలో బండాపు తిరుపతి, నాగల్ల తిరుపతి ఇద్దుబోనుయేసు, ఇద్దుబోను సోము, ఇద్దుబోను.కృష్ణ, ఇద్దుబోను.శంకరరావు ఇద్దుబోను.శ్రీను, పడాల.రాముమ ఇద్దుబోను. అప్పలనాయుడు, ఇద్దుబోను. రాము తదితరులు పాల్గొన్నారు.

## దాడి తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎంపి బెల్లాన



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి శ్రీ దాడితల్లి పండగ వారాలు ప్రారంభం సందర్భంలో విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులు బెల్లానా చంద్రశేఖర్ సోమవారం దాడి తల్లి అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పూజారి పిండప్రోలు మణిశర్మ తీర్ధ ప్రసాదాలు అందజేసి ఆశీర్వాదం ఆంచారు.

## పెంట గ్రామంలో సామూహిక హారతిలో పాల్గొన్న మహిళలు



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పెంటగ్రా మంలో వేంచేసియున్న శ్రీఅన్నపూర్ణసహిత నగరేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం భక్తులు పాల్గొన్నారు. ఈ మేరకు పాల్గుణమాసం డోలాపూర్ణిమ శుభసందర్భంగా ప్రత్యేక పూజలలో భాగంగా సామూహికహారతి కార్యక్ర మం, మీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచారకులు ధూపంవాసు ఘనంగా నిర్వహించారు. అనంతరం రెండు రోజుల పాటు మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బేబినాయన



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల శంఖారావం పూరిస్తూ సోమవారం బొబ్బిలి పట్టణంలో గల 9వ వార్డులో ఉమ్మడి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఇంటింటికి ప్రచారం లో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన, జనసేన పార్టీ ఇంచా ర్జ్ గౌరవ శ్రీ గిరడ.అప్పలస్వామి ,9వ వార్డు ఇంచార్జ్ లు సిరిపురపు వెంకట రమణ గారు,కోసూరు బ్రహ్మాజి ,కేసనకుర్తి త్రినాధరావు,జనసేన పార్టీ నాయకులు పెద్దింటి.మనోజ్,జనసేన పార్టీ నాయకులు లంక రమేష్ ,బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కిశరత్ బాబు,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు,పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబల శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకరి సాయిరమేష్, మున్సిపాలిటీలో గల ప్రస్తుత మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జి లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పట్టణ మరియు మండల స్థాయి లో గల తెలుగుదేశం-జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యావన్మంది కూడా పాల్గొనడం జరిగింది.

# సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి

## ఇంటిఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మరల ముఖ్యమంత్రి గా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించి కావాలని ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రజలను కోరారు.ఈ మేరకు సోమవారం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొబ్బిలి మండల పరిధిలోగల మోసూరు వలస ఎరకన్న దొర వలస, డుంగురు వలస, చిలకమ్మా వలస విజయపురి గ్రామాలలో ఆయన పర్యటించి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ మంచి సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ సీఎం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు,వైస్ ఎంపీపీ అరసాడ శంకరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, ఎంపీటీసీ గొర్లి తిరుపతిరావు, వైసిపి నాయకులు వివిధ గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

- ముసిడిపల్లి పంప్ హౌస్ కార్మికుల నిరసన
- నేడు విఎంసి వద్ద ఆకలి దీక్ష చేపడతామని వెల్లడి



**శృంగవరపుకోట, మార్చి 25, మేజర్‌న్యూస్:** విజయనగరం కార్పొరేషన్ ప్రజానీకానికి త్రాగునీరు అందిస్తున్న ముసిడి పల్లి , రామతీర్థం నెల్లిమర్ల మాస్టర్ పంపు హౌస్ కార్మికులకు 2023 జూన్, నవంబర్, డిసెంబర్,2024 జనవరి, ఫిబ్రవరి జీతాలు రావాల్సి ఉందని యూనియన్ నాయకులు జగన్నాథం, లక్ష్మణ రావు, చంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు పంపు హౌస్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 16న గౌరవ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో జీతాలు చెల్లిస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చి నేటికి డబ్బులు చెల్లించలేదని నెలలు తరబడి జీతాలు ఇవ్వకుంటే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. అందుకే నేడు మంగళవారం విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే ఆకలి దీక్షలో పాల్గొంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# అలజంగి గ్రామం నుండి 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



**బొబ్బిలి, మార్చి 25, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం అలజంగి గ్రామం నుండి 30 మాదిగ (చెంచయ్య గారి కుటుంబస్తులు) గర్భాపు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం బొబ్బిలి కోటలోకి వచ్చి గౌరవ శ్రీ బేబినాయన సమక్షంలో ప్రస్తుత అధికార వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరికీ గౌరవ బేబినాయన తెలుగుదేశంపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలజంగి సర్పంచ్ ప్రతినిధి రేజేటి.బుజ్జి, బొబ్బిలి మున్సిపాలిటీలో గల 22వ వార్డు సీనియర్ నాయకులు బొద్దాన.అప్పారావు,తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి కాగాన సునీల్ పాల్గొనడం జరిగిందిలి

### అయ్యప్ప స్వామి తిరువీధి మహోత్సవం
## అనంతరం భారీ అన్న సమారాధన



**సాలూరు, మార్చి 25, మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలు పల్లకిలో అయ్యప్ప స్వామి ఆలయము నుండి మెయిన్ రోడ్డు మీదగా కోమటిపేట కోటవీధి శివాజీ సెంటర్ మీదుగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేశారు అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ హరి గురు స్వామి విలేకరులతో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భముగా ప్రతి సంవత్సరం ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు అన్న సమారాధన అనంతరం రాత్రి 7 గంటలకు కోవెల 18 మెట్లు వద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు భక్తులు అన్న సమారాధన కార్యక్రమానికి భారీ స్థాయిలో వచ్చి స్వామివారి ప్రసాదాలు తీసుకున్నారు ఊరేగింపు కార్యక్రమానికి అయ్యప్ప స్వామి గురు స్వాములు నైనా శ్రీను నాయుడు పి మోహన జీటీ నాయుడు ఎస్ సూర్యనారాయణ పాచిపెంట సాలూరు గురు స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఉత్సవ విగ్రహాలను పాలాభిషేకము నిర్వహించారు.

### ఘనంగా షిరిడీ సాయి
## 18వ వార్షి కోత్సవ కార్యక్రమం



**వంగర, మార్చి 25, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని మడ్డువలస జలాశయ పథకం సమీపాన సంజీవినీ పర్వతం కొండపైన వెలసిన షిరిడీ సాయి బాబా 18వ వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఆలయ కమిటీ, మడ్డువలస తదితర గ్రామాల నుండి బాబా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. షిరిడీసాయిబాబా ఆలయం నిర్మించి ఈ రోజుకు 18 సంవత్సరాలు అయిన సందర్భంగా 18వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయకమిటీ, భక్తులు ఎంతో వేడుకగా జరిపారు. షిరిడీ సాయిబాబా మందిరం లోబాబాకు ప్రత్యేక పూజలునిర్వహించిన అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందులో పలు గ్రామాల బాబా భక్తులు పాల్గొని బాబాకు ఇష్టమైన పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వి.అర్జునరావు, పసుమర్తి వెంకట్రావు, తదితరలు పాల్గొన్నారు.

## అరవై కుటుంబాలు టిడిపిలో చేరికలు



**రేగిడి, మార్చి 25, మేజర్‌న్యూస్:** మండలం సోమరాజు పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బూడు పైడితల్లి, సత్యం నాయుడుల తో పాటు అరవై కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరారు. శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో రాజాం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ సమక్షంలో వైసిపిని వీడి టిడిపి లో చేరారు.వీరిని కోండ్రు మురళీ మోహన్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనపై ప్రజలు విసుగు చెంది టిడిపి కూటమి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, నాయకులు గేదెల బాలమురళి, పాలూరి రామినాయుడు, బూడు ఆదినారాయణ,శాసపు గోవింద నాయుడు, చల్ల భుజంగరావు, తునివాడ ధనుంజయ్, పైల వినయ్,అంబల్ల సత్యం నాయుడు, సన్నిబాబు, బాలి రామినాయుడు, నల్లి భాస్కర్ రావు, తుమ్మి సింహాచలం,ధనుంజయ్, అచ్చుతరావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుమిలి షిరిడి సాయి ఆలయంలో ఘనంగా వారికోత్సవ వేడుకలు

**పూసపాటిరేగ, మార్చి 25, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి గ్రామంలో షిరిడి సాయిబాబా 28వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. షిరిడి సాయిబాబా కు వేకువ జాము నుంచే సాయిబాబాకు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. పాలాభిషేకంతోపాటు వివిధ రకాల పళ్ళ రసాలతో సాయినాధుని అభిషేకాలను నిర్వహించేందుకు భక్తులు పోటీపడ్డారు. భక్తులతో కిటకిటలాడిన సాయినాధుని ప్రాంగణం సాయినాధుని నామస్మరణతో మార్మోగింది. వార్షికోత్సవంతో పాటు పౌర్ణమి కూడా కలిసి రావడంతో సాయినాధుని వార్షికోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా విశాఖపట్నం పరిసర ప్రాంతాలకు కూడా సాయినాధుని సన్నిధికి చేరుకొని బాబా సేవలో భక్తులు పాల్గొన్నారు.. షిరిడి సాయినాధునికి పలు రకాల పుష్పాలంకరణ ఆకట్టుకుంది. లోక శాంతి కళ్యానార్థం భక్తుల ఆధ్వర్యంలో



ప్రత్యేక హోమాన్ని కూడా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## మోక్షానికి మార్గం జ్ఞానం



**రేగిడి, మార్చి 25, మేజర్‌న్యూస్:** జ్ఞానం తోనే మోక్షానికి మార్గమని వక్తలు స్వామి విష్ణు దేవానంద్ సరస్వతి అన్నారు. సోమవారం హోళీ పౌర్ణమి పురస్కరించుకొని రేగిడి దత్త పీఠం లో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యనారాయణ నాయుడు అధ్యక్షతన దత్త జ్ఞాన బోధ సభ జరిగింది.ఈ సందర్భంగా వక్తలు హోళీ పౌర్ణమి విశిష్టతను వివరిస్తూ త్రేతాయుగంలో రఘు మహారాజు కాలం లో హోళికా అనే రాక్షసి పసికందు లను పుట్టీ పుట్టగానే మింగేస్తుంది ప్రజలు చాలా కాలం విసిగి వేసారి రఘు మహారాజు దృష్టి కి తీసుకెళ్ళారని,రఘు మహారాజు హోళికా రాక్షసిని సంహరించిన కారణంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగే హోళీ పండుగ దీనినే కాముని పున్నమి అంటారని వివరించారు. దీని అంతరార్థం ఏమంటే మనలో అనంతమైన స్వార్ధ పూరితమైన కోర్కెలు ను దహించటమే కాముని పున్నమి మనలో దుష్ట గుణాలను సంహరించుటే హోళికా దహనం. అందుకు జ్ఞానం మే మూలం. జ్ఞానానికి ఆధ్యాత్మికతే శరణ్యం అందుకే జ్ఞానాదేవతు కైవల్యం అని పెద్దలు అన్నారన్నారు.ఈ కార్యక్రమంలో దత్త పీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు మాస్టారు యర్రా పాత్రుని భాస్కరరావు కుడుతుల మురళీ జల్లు శివ పూతి బాలక్రిష్ణ సుబ్బారావు సిరిపోతు సింహాద్రి నాయుడు బెవర రాంబాబు గజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## నియోజకవర్గ మరింత అభివృద్ధి కోసం మరో అవకాశాన్ని ఇవ్వండి

**- కరోనా కష్టకాలంలో కూడా మీతోనే ఉన్నా**
**- జగన్ పాలనలో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెట్టాయి**
**- పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు**

**పార్వతీపురం, మార్చి 25, మేజర్‌న్యూస్:** గత ఐదే లలో ప్రజలు పార్వతిపురం నియోజకవర్గంలో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనునిత్యం ప్రజలతోనే ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కంకణ బదులున్నాయి ముందుకు వెళ్లానని మరో మారు అవకాశం ఇచ్చి ప్రజలు జీవించాలని పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు విజ్ఞప్తి చేశారు. అవకాశం ఇస్తే నియోజకవర్గం లో మరింత అభివృద్ధి తో పాటు సంక్షేమ బాట పట్టే విధంగా అలుపెరగని సేవ చేస్తానని భరోసా పలికారు. రానున్న సాధారణ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సీతానగరం మండలం కాసాయిపేట పార్వతీపురం మున్సిపాలిటీ జగన్నాధపురం లో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఇంటింటా వెళ్లి ప్రజల అవసరాలు ఇప్పటివరకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు అడిగి తెలుసుకుని మరో అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి దిశగా మరింత ముందుకు పోవాలంటే సీఎంగా జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి మద్దతు పలకాలని కోరారు. నియోజకవర్గ మొత్తం మీద గతంలో ఎన్నడూ లేని మాదిరి పట్టణ గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంటింటా తాగునీటి కొళాయిల సదుపాయాన్ని కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి జగనన్న కాలనీలో ఇంటి స్థలంతో పాటు నిర్మాణ అవకాశాన్ని కల్పించినట్లు ఏ ప్రభుత్వం చేయని మాదిరి సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని దళారీ వ్యవస్థకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోనే పథకాలు యొక్క నగదు జమ



అయ్యేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడంతో లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని అన్నారు. స్థానిక నాయకత్వం సమిష్టిగా ముందుకు వెళ్లి వైఎస్ఆర్సిపి గెలుపుకు కృషి చేయాలని ఎక్కడైనా అరకుల బేధాభిప్రాయాలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి సరి చేసుకొని పార్టీ గెలుపుకు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కరోనా సమయంలో కూడా ప్రజలు వెంటే ఉండి ప్రజల అవసరాలను ధనవంతు సహాయంగా తీర్చడం జరిగిందని గుర్తు చేయటంతో సభలో హాజరైన జన సందోహం అరసాతి రేఖలను వ్యక్తం చేయడం కనిపించింది. ఎన్నికలవేళ రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీ కోటమి సభ్యులు కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా వాగ్దానాలు చేస్తారని ఐదేళ్లలో ఒక్కసారి కూడా తమ ముఖాన్ని వార్డుల్లో చూపించిన నాయకులు ఎన్నికల నాట ప్రత్యక్షమై ప్రజలను మోసగించేందుకు సిద్ధపడుతున్నారని అంతా అప్రమత్తంగా ఉండి తిప్పి కొట్టాలని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సీతానగరం మండల పార్టీ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు అలాగే మున్సిపాలిటీ పరిధిలోని చైర్పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ గొర్రెల మాధవరావు స్థానిక నాయకులు చిన్నమనాయుడు భక్తుల శ్రీనివాసరావు మజ్జి నాగమణి అధికార పార్టీ కౌన్సిలర్లు గృహ సాధువులు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో పోలమ్మ దేవత పండగ సంబరాలు

**బాడంగి, మార్చి 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాడంగి గ్రామ ప్రజల ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి ఆరాధ్య దేవత అయిన బాడంగి పోలమ్మ గ్రామ దేవత పండగను ఈనెల 24వ తేదీన ఉయ్యాల కంబాలతో ప్రారంభమై 25వ తేదీన తొలేళ్లు, 26వ తేదీన అమ్మ వారు ఘటాలు తిరు వీధి లో తిరుగుట ఉజ్జీలు బళ్ళు అదేవిధంగా 27వ తేదీన బుధవారం అనుపోత్సవంతో పండుగ ముగుస్తుంది అని బాడంగి పోలమ్మ గ్రామదేవత కమిటీ వారు మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు సర్పంచు కండి రమేశ్‌లు తెలిపారు గ్రామదేవత పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు గ్రామంలో ఎటువంటి అల్లర్లు ఉండకుండా ఉండటం కోసం బాడంగి పోలీసులు బందోబస్తు కూడా ఉండటం గమనార్హం.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

### పోలీసుల సూచనలను ప్రజలు పాటించాలి

### - రూరల్ సీఐ ధనుంజయరావు



అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: ఎన్నికల వేళ ప్రజలు సంయమనం పాటించాలని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణయే లక్ష్యంగా పోలీసులు చేసిన సూచనలను ప్రజలు పాటించాలని అనకాపల్లి రూరల్ సీఐ ఎస్.దనుంజయరావు అన్నారు. నేటి దినపత్రిక సూర్యతో ఆయన సోమవారం మాట్లాడారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా గ్రామాల్లో ఎప్పటికప్పుడు సిబ్బందితో కలిసి పర్యటిస్తున్నమని అన్నారు. చట్టం గురించి ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సుమారు 700 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. ఎన్నికల వేళ కావడంతో కోడ్ అమలులోకి ఉన్నందున గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎక్కడా నలుగురు కంటే ఎక్కువ మంది గుమ్మికోడవద్దని, ప్రచారాలు, సమావేశాలకు ఎన్నికల అధికారుల వద్ద అనుమతులు తప్పక తీసుకోవాలని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి అని, ఎటువంటి ఆ సాంఘిక కార్యక్రమాలు మీ దృష్టికి వచ్చినా సమాచారం ఇవ్వాలని కోరారు. చాలా మంది వ్యసనపరులు నిర్వహిస్తున్న ఆ సాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తున్నామని, బెయిల్ కూడా లేకుండా కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామాల్లో సిబ్బంది పర్యవేక్షణ క్షుణ్ణంగా ఉందని, దయచేసి ఎవ్వరు క్రిమినల్ చర్యలకు పూనుకోవద్దని, గ్రామాల్లో మహిళా పోలీసుల నుంచి నేరుగా సమాచారం ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా వ్యసనపరులను హెచ్చరించారు. అన్ని గ్రామాలు మాకు సమానమేనని, ఏ గ్రామాన్ని సమస్యాత్మకంగా మేము గుర్తించడం లేదన్నారు. ప్రజల సహాయ సహకారంతో అనకాపల్లి రూరల్ సర్కిల్ లోని ఎక్కడ అవాంతరాలు లేకుం డా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలియజేసారు.

## ప్రజలకు అందుబాటులో ఉన్న వారిని ఆదరించండి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం టౌన్, మార్చి 25, మేజర్ న్యూస్:ప్రజలకు అందుబాటులో ఉన్న వారిని ఆదరించండి. అభివృద్ధి చేసే వారిని ప్రోత్సహించండి, నిరంతరం ప్రజా సేవ చేసే వారిని గెలిపించండి అంటూ ఉత్సాహంగా కోలగట్ల ఎన్నికల ప్రచారం సాగింది. ఈరోజు దాసన్నపేటలోని యాత వీధి, నాగవంశం వీధి తదితర ప్రాంతాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రచారంలో పాల్గొని ఓటర్లను చైతన్య పరిచారు. ఆయన రాకతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. నగరాన్ని అభివృద్ధి చేసిన ప్రజా సేవకునికి మళ్లీ పట్టం కడతామని స్థానికులు చెప్పడంతో హర్షాతిరేకాలు మిన్నంటాయి. దారి పొడవున జనం నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాన్ని దిద్దారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పొంతపల్లి మాలతి, జోనల్ ఇన్చార్జి బొద్దాన అప్పారావు మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఈ ఐదేళ్లలో జరిగిందని అన్నారు. పెద్దపల్లిటూరిగా ఉన్న విజయనగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టిన నాటినుండి ఎన్నికలు వచ్చే వరకు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలు పాలుపంచుకున్నారన్నారు. కరోనా కష్టకాలంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దాసన్నపేట ప్రజలకు దాహార్తి సమస్య ఉండేదని దీంతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి రోజు విడిచి రోజు మంచినీటి పంపిణీ జరిగే విధంగా చూశారన్నారు. ఓవైపు మౌలిక సదుపాయాల కల్పన, మరోవైపు నగరంలో అభివృద్ధి పనులను చేపట్టి ఒక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రజా నాయకుడిగా కాకుండా ప్రజాసేవకుడిగా ఆయన అందించిన సేవలు మరో 5 ఏళ్ల పాటు కొనసాగాలంటే మరోసారి ఆయనను శాసనసభ్యునిగా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తే స్థానికంగా కోలగట్ల అభివృద్ధి పాలన అందించారన్నారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజా పాలన సాగిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారునాయుడు, మన్యాల కృష్ణ, గదుల సత్యలత, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి,జోనల్ ఇన్చార్జి బోడసింగి ఈశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, పొంతపల్లి గోపి, మజ్జి శ్రీను, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక న్యాయ వాదుల సంఘం ఎన్నికలో పోటీ అనివార్యం

విజయ నగరం లీగల్ మార్చి 25ఈ నెల 28 న జరగబోవు న్యాయ వాదుల సంఘం ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య పోటీ అనివార్యం. గత కార్యవర్గం సమయం ముగియడంతో ఈ నెల 28 న స్థానిక న్యాయ వాదుల సంఘం ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి అల్లాడ హరీష్,కంటుభుక్త శ్రీనివాసరావు, సరిపల్లి నాగేశ్వర రావు లు నామినేషన్ లు దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి పెడాడ శివప్రసాద్ దాసరి ఈశ్వర రావు లు, సంయుక్త కార్యదర్శి పదవికి ఏర్రసూరి పైడి వెంకట రమణ మూర్తి ,సారిక సతీషలు, కోశాధికారి పదవికి బీంపల్లి రవి, కొన చిన అప్పారావు నాయుడులు నానినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణ నేపథ్యంలో వీరిమధ్య సయోధ్య కురదక పోవడంతో ఈ పదవులకు అభ్యర్థుల మధ్య పోటీ అనివార్యంగా నెలకొం ది.కార్యదర్శి పదవికి గునకర్ సంతోష్,దాసరి ఈశ్వర రావు లు నామినేషన్ లు దాఖలు చేశారు అయితే వీరువురు,కొంత మంది పెద్దలు కుదిర్చిన సయోధ్య తో దాసరి ఈశ్వర రావు కార్యదర్శి పదవి పోటీ నుండి విరమించు కోవడంతో సంతోష్ ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. కాగా గ్రంధాలయ కార్యదర్శి గా ఎం పీటర్ మార్టిన్, స్పోర్ట్స్ సెక్రటరీ గా ఎన్ నాగేశ్వర రావు, మహిళా రిప్రజంటేటివ్ గా పి రుక్మిణీ,సీనియర్ ఎగ్జిక్యూటి వులుగా యు వి రాజేష్, కె బ్యూలా రాణి లు, జూనియర్ ఎగ్జిక్యూటి వులు గా జి యల్ లోకనాథ్ పట్నాయక్, పి రోహిణి, జి ఎల్ గాయత్రి దేవి లు ఒక్కరే మాత్రమే నానినేష న్లు దాఖలు చేయడం తో వీరు ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు

## ఈ వేసవి దాహార్తి తీరేనా?

### నెల రోజులుగా మెగా తాగు నీరు వృధా...

### అరికట్టే నాధులే లేరా?



అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గంలో ఈ ఏడాదిలో వేసవి దాహార్తి తీరే దారి కానరావడం లేదు. ఎన్నికల సమీపిస్తున్న వేళ తాగునీటి ఎద్దడిని ఎవ్వరు పట్టించుకోవడం లేదు. మండలంలోని పలు గ్రామాల్లో సరిపడా తాగు నీటి సరఫరా లేక ప్రజలు వేసవి ప్రారంభం కాకముందే నేటి కోసం అల్లాల్లాడుతున్నారు. దీనికితోడు సంపతిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా తాగునీటి పథకం పైపు లైన్లు ఎక్కడికక్కడ లీకులై పరిశుద్ధమైన తాగునీరు సైతం వృధాగా పోతున్నా కట్టడి చేయాల్సిన సిబ్బంది కానరావడం లేదు. కొత్తూరు మేజర్ పంచాయతి శివారు ఏలేరు కాలువ వద్ద నెల రోజులుగా పైపు లైన్లు దెబ్బతిని తాగునీరు కాలువ గట్టు మీద గల రహదారి పై పొంగిపొర్లుతుంది. అలాగే మండలంలోని ప్రధాన మంత్రి జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటి కుళాయి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయు సందర్భంగా ఉన్న పంచాయతీ కుళాయిలు సైతం పెకిలించి వేయడంతో ఆయా ప్రాంతాల్లో తాగి నీటి ఎద్దడి మొదలయ్యింది. ఎన్నికల వేళ అధికారులు అందరూ బిజీ గా ఉండడంతో తాగు నీటి అవసరాలను గాలికి ఒదిలేసినట్లు అయ్యిందని పలువురు ప్రజా నాయకులు సైతం మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వేసవిలో తాగునీటి ఎద్దడికి కళ్లెం వేస్తారని, ఎక్కడికక్కడ తాగునీటి సరఫరాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ముమ్మాటికి ప్రభుత్వ హత్యే



గజపతినగరం మార్చి 25(మేజర్ న్యూస్): గజపతినగరం మండలం మరిపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూరాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వారికి నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, తమ భూమిని వైసిపి నేతలు కబ్జా చేయడంతోనే చేనేత కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది, ఇది ముమ్మాటికి జగన్ సర్కార్ చేసిన హత్యేనని గజపతినగరం ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఖండించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...



మద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఎయిర్పోర్ట్ జంక్షన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ జంక్షన్ జాతీయ రహదారి వద్ద ఆటోను టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి మృతి చెందగా, మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి జయంతి మహోత్సవం



పద్మనాభం, మార్చి25, మేజర్ న్యూస్ :మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ వద్ద ఉన్న శ్రీదర్మ శాస్త అయ్యప్ప సేవా పీఠంలో సోమవారం సేవా పీఠం అధ్యక్షుడు కె.రాంబాబు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జయంతి మహోత్సవంను భక్తులు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా గురుస్వామి సామవేదం బదిరాకావాసు అర్చక బృందం ముందుగా గణపతి పూజ, పుణ్యాహావచనం నిర్వహించారు. అనంతరం రాంబాబు, తులసిలక్ష్మి,సత్యనారాయణ, సన్యాసమ్మ పుణ్య దంపతులతో అర్చకులు అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు వేద మంత్రాలతో చేయించారు. అనంతరం స్వామివారి అష్టోత్తర శతనామావళిని అర్చకులు పఠించారు.అలాగే హెూమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నెల్లిమర్ల శ్రీదుర్గ మహాపీఠాధిపతి శ్రవణ చైతన్య చిన్న స్వామి పీఠంను సందర్శించి పూజలు చేసారు. అనంతరం చిన్నస్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు అనుగ్రాహాభాషణ చేసారు. పద్మనాభం త్వరలోనే మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆలపించిన భక్తి పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పీఠం ఆవరణలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమంను భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు,భీమిలి వైసీపీ అధ్యక్షుడు గాడు శ్రీను నాయకులు మరగడ అప్పారావు, ఆదిబాబు,ఈశ్వరరావు,ఎర్రిబాబు పాల్గొన్నారు.

## పతివాడ విద్యుత్ ఉపకేంద్రం

# పరిధిలో సరఫరా నిలిపివేత

పూసపాటిరేగ, మార్చి 25, మేజర్‌న్యూస్: మండలంలోని పతివాడ విచిత్ ఉపకేంద్రం పరిధిలో చెట్ల తొలగింపు చర్యల్లో భాగంగా ఏఈ అప్పల స్వామి తెలిపారు.. పతివాడ సబ్ స్టేషన్ పరిధిలో చౌడువాడ,, కోనయ పాలెం, కొణతాల పాలెం, రోలు చప్పిడి, కృష్ణాపురం, పతివాడ, బర్రిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున ఈ విషయాన్ని వినియో గదారులు గమనించాలని ఓ ప్రకటనలో ఏఈ అప్పలస్వామి తెలిపారు.

## స్వచ్ఛందంగా నాటూ తుపాకులు

# అప్పగించిన ముగ్గురు గిరిజనులు

పెదబయలు, మార్చ్ 25, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటనఉత్తర్వుల మేరకు పెదబయలు మండలం గల్ల గండ పంచాయితీ కుతంగీ పుట్ గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజనులు మూడు నాటు తుపాకులు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మనోజ్ కుమార్ కు సోమవారం అప్పగించారు. ఇటీవల కాలంలో జిల్లా ఎస్పీ నాటు తుపాకులు కలిగి ఉన్న గిరిజనులు స్వచ్ఛందంగా తమనాటు తుపాకులను ఆయా పోలీస్ స్టేషన్లకు అప్పగిస్తే వారిపై ఎటువంటి కేసులు ఉండాలని ప్రకటన చేయడంతో స్పందించిన గిరిజనులు వారి వద్ద ఉన్న నాటు తుపాకులు పెదబయలు పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి పాంగి లవకుశ, కిల్లో గోపాల్,కొర్ర బిస్నాద్ ముగ్గురు ఎస్సై కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఇతర పంచాయితీ పరిధిలో గల గ్రామా ల గిరిజనులు ఎవరైనా నాటు తుపాకులు కలిగి ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అందజేయాలని కోరారు.

## పసుపు రంగుగా మారిన జంట పట్టణాలు



పలాస, మార్చ్ 25, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గ టిడిపి శాసన సభ సభ్యులుగా టికెట్ ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గౌతు శిరీష కు, ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రకటించిన అనంతరం. మొ ట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంలో నియోజ కవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు వేలాదిమంది వారికి ఘన స్వాగతం పలికేందుకు కొసంగి పురం జంక్షన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీగా నుంచి మూడు రోడ్ల కూడల మీదుగా టిడిపి కార్యాలయానికి బయలుదేరారు.. దీంతో జంట పట్టణాలు పసుపు రంగుగా మారాయి.

# కొంకసింగిలో గడ్డిమేటు దగ్ధం



గొలుగొండ, మార్చి 25, మేజర్‌న్యూస్: మండలంలోని కొంకసింగి గ్రామంలో పాడి రైతుకు చెందిన గడ్డి మేటు దగ్ధమైంది. గ్రామానికి చెందిన మడుగు సూరిబాబు పశువులు మేపుకు అనుకూలంగా ఏర్పాటు చేసుకున్న గడ్డి మేటు సోమవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. విద్యుత్ వైర్ల నుంచి అగ్ని రాజుకొని ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు వాపోతున్నారు. ఈ ప్రమాదంలో తనకు 30వేల నష్టం జరిగిందని తెలిపాడు.

# కోడూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



బాడంగి, మార్చి 25, మేజర్‌న్యూస్: కోడూరు గ్రామంలో సోమవారం బీసీ సాధికార కొప్పల వెలమ విజయనగరం పార్లమెంటరీ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలోబాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మంను నిర్వహించారు ఈ సందర్భంగా వారు సూర్య ప్రతినిధితో మాట్లా డుతూ రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు కోడూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంను 100శాతం రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని వారు అన్నారు గ్రామంలో గల కుటుంబాలు వారందరిని కలిసి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలు తో పేద ప్రజలకు యువతకు న్యాయం ఏవిధంగా జరుగుతుం దోనని ప్రజలకు వివరించినట్లు వారు తెలిపారు ప్రతి గడపగడపకు వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మైనార్టీఎస్సీ ఎస్టీలకు బీసీలకు అన్ని కులాలకు వివిధ రకాల సంక్షేమ పథకాలు సబ్సిడీ రూపంలో ప్రజలకు అందించి పేద ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా అన్ని సంక్షేమ పథకాలు నేరుగా వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యేవని వారు ప్రజల కు వివరించినట్లు వారు తెలిపారు వైకాపా ప్రభుత్వంలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు అని కావున వచ్చే ఎన్నికల్లో మీరంతాటిడిపి పార్టీని గెలిపిస్తే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు అర్హులైన కుటుంబాల వారందరికీ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తే ప్రతి కుటుంబానికిసంక్షేమ పథకాలు అందుతాయని పేద ప్రజల బ్రతుకులకుబాబు షూరిటీ యువత భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారెంటీ అని చంద్రబాబు నాయుడు పేద ప్రజలందరికీ భరోసా ఇచ్చినట్లు వారు ఇంటింటికి వెళ్లి వివరించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి గ్రామ అధ్యక్షులు కొల్లి సత్య రావు టిడిపి గ్రామనా యకులు వెన్నెల గణేష అలజంగి పుష్పనాదం కొల్లి తిరుపతి కె సత్యం రెడ్డి జగన్మోహన్రావు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు



వంగర, మార్చి 25, మేజర్‌న్యూస్: జిల్లావ్యాప్తంగా హోలీ వేడుకలు అంబరాన్నంటాయి.అంతటా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగు లు నిండాలని ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య చిన్నాపెద్దా తేడా లేకుండా హోలీ ఆడారు. పలు చోట్ల కామదహనాలు కూడా జరిపారు. మన్మథుని పరాకాష్టకు పరమ శివుడు ఆగ్రహరూపం దాల్చిన సందర్భంగా కాముడిని దహనం చేసిన రోజుగా కామదహనం జరుపుకున్నారు. ఈ వేడుక ల్లో భాగంగా మహిళలు, చిన్నారులు ఆటపాటలతో అలరించారు. అనంతరం నిర్వహించిన కామదహనానికి హాజరయ్యారు. అంతా మంచి జరగాలని వేడుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగి పోయారు. యువకులు సందడి చేశారు. పాటలకు డాన్సులు చేస్తూ ఎంజా య్ చేశారు. వీరఘట్టంమండలంలో ఆదివాసీ గూడాలలో హోలీ పండుగ సంబరాలు జరుపుకొన్నారు. గిరిజనులు ఆడే ఆటపాటలు ఆదివాసుల రం గుల వేడుకలు అదివికే అందానిస్తున్నాయి. అడవులతోనే మమేకమైన ఆదివా సుల సహజమైన జీవనశైలికి దురాడీ పండగ అద్దం పడుతోంది. రాధా కృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. టమాటలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని గ్రామ ప్రజలకు తెలియజేయండి

## వైసిపి నాయకులు కృష్ణచైతన్య



పోలాకి మార్చి 25, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమాన్ని గ్రామ ప్రజలకు ఇంటింటా తెలియజేసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వైసిపి బీసీ జోనల్ ఇన్చార్జి ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీ బుధవారం రాళ్లపాడు నుండి ప్రారంభం కానున్న దాసన్న ఎన్నికల ప్రచారానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను సమాయత్తం సిద్ధంచేస్తూ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పోలాకి మండలంలో దాసన్న ఎన్నికల ప్రచార సంసిద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలాకి మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ బూటకపు మాటలు ప్రచారానికి తెరదించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి ప్రచారానికి ధీటుగా సమాధానం చెప్పడానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే మనకు శ్రీరామరక్షని ప్రజా సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రతీ ఒక్కరూ లక్ష్యమని తెలిపారు. రానున్న 40 రోజులు అందరం సమిష్టిగా కృషి చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ముద్దాడ బైరాగి నాయుడు, ఏఎంసి చైర్మన్ దుంపల భాస్కరరావు , వైస్ ఎంపిపి కోట అప్పారావు స్థానిక సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ ఎంపిటిసి ప్రతినిధి తూలుగు అశోక్ ధర్మాన లక్ష్మణ దాస్, మండల పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణారావు, జె సి ఎస్ కన్వీనర్ కనితి సత్తిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి లక్ష్మణరావు, డైరెక్టర్ లంద ఎర్రయ్య ఆర్ త్రినాధ రావు సర్పంచులు ఎంపిటిసి లు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హోళీ పౌర్ణమి పూజలు



సంతబొమ్మాళి, మర్చి 25, మేజర్‌న్యూస్: నౌపడ గ్రామంలో వెలిసిఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ మఠం దేవాలయంలో లక్ష్మీనారాయణ స్వామికి విశేషపూజలు నిర్వహించి హోలీ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా స్వామి వారికి సుప్రభాత సేవ విశేష అలంకార సేవ హోలికా పూర్ణిమ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నగేష్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు . తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం విష్ణు స్తోత్ర పారాయణ సామూహిక లక్ష్మీనారాయణ పారాయణ నిర్వహించి మహా హారతులు సమర్పించారు.

## ఆదరించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

### విశాఖ పోర్ట్ స్టేడియంలో వాకర్స్‌తో కె.కె రాజు



అక్కయ్యపాలెం,మార్చి 25 మేజర్‌న్యూస్:వచ్చే ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు పోర్ట్ వాకర్స్ కు హామీ ఇచ్చారు.ఈ మేరకు అక్కయ్యపాలెం లో గల పోర్టు స్టేడియంలో 14వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు తో కలిసి ఈరోజు మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వచ్చే ఎన్నికల్లో నన్ను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటికే విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీతమ్మధార నుండి మాధవధార వరకు గల గిరిప్రదక్షిణ రోడ్డును విస్తరణ, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డు కూడా విస్తరణ పనులు పూర్తి చేయడం జరిగిందని, పోర్టు సి ఎస్ ఆర్ నిధులు సుమారు 34 కోట్ల 75 లక్షలు రూపాయలు రాబట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో ఇప్పటికే ఇనార్బిట్ మాల్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అక్కడే ఐటి టవర్ కూడా త్వరలో నిర్మించడం జరుగుతుందని తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి కాశీ విశ్వనాథ్,ఆనంద్ సింగ్,దేవుడు బాబు మాస్టర్, బులుసు జగదీష్,14 నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు ఇతర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 43వార్డు పార్టీ శ్రేణులుతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న - కె.కె రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ ఉత్తరం నియోజకవర్గం 43వ వార్డు అక్కయ్యపాలెం శ్రీనివాస నగర్ ఇంటి వద్ద 43వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు పాల్గొని పార్టీ శ్రేణులును ఉందేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో చైర్మన్,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శివగణేష్,జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, రవీందర్నాథ్ ఠాగూర్,తిరుపతి రావు,పారుపల్లి రవి,బైర వెంకట్,43వ వార్డు సీనియర్ నాయకులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ కు కాపులపై చిత్త శుద్ధి లేదు

### కాపు భవనం స్థలంలో వైకాపా కార్యాలయం- ఉమ్మడి పార్టీ నాయకులు.



అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం కేఎన్ఆర్ పేట గ్రామంలో సర్వే నెంబరు 75-1లో అక్రమంగా నిర్మిస్తున్న వైకాపా జిల్లా పార్టీ కార్యాలయాన్ని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, జిల్లా బీజేపీ అద్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు సంయుక్తంగా సోమవారం సందర్శించారు. ప్రభుత్వ స్థలంలో వైకాపా కార్యాలయాన్ని నిర్మించడం చాలా దారుణం అని అన్నారు. పేదవాడు ఒక్క సెంటు స్థలంలో ఇల్లు కడితే నిబంధనలు పేరుతో కూల్చేసే అధికారులు ఇప్పుడు పడుకున్నారు అని అన్నారు. వైకాపా అక్రమంగా నిర్మిస్తున్న దానిపై హై కోర్టును ఆశ్రయించగా కోర్టు నిర్మాణాన్ని ఆపాలని చెప్పిందనీ అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారు అని అన్నారు. జగన్ రెడ్డికి కాపులపై చిత్తశుద్ధి ఉంటే కాపు భవన్ స్థలంలో కట్టిన వైకాపా కార్యాలయాన్ని కాపులకు ఇవ్వాలన్నారు.టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం రాగానే అనకాపల్లిలో 2కోట్ల రూపాయిలతో కాపు సంక్షేమ భవనాన్ని నిర్మిస్తామన్నారు. జగన్ రెడ్డి పైశాచికం వల్లే లక్షలాది కాపు యువత రిజ్వేషన్లు లేక ఉద్యోగాలు కోల్పోయారాన్నారు. వైకాపా నిరంకుశ ప్రభుత్వానికి ఇంక మిగిలింది 50 రోజులు మాత్రమేనన్నారు. వైకాపా ప్రభుత్వం రిజ్వేషన్ల పేరుతో కాపులను మోసం చేసిందని, టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే కాపులకు 5శాతం రిజ్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు,కసిరెడ్డి సత్తిబాబు, సిరసపల్లి సన్యాసి రావు, శ్రీరామదాసు గోవింద రావు, తాడి రామకృష్ణ, గొంతిన శ్రీనివాసరావు, నిమ్మధల సన్యాసి నాయుడు, దుర్గా ప్రసాద్, బంటు రవి, గోవింద రాజు, గల్లా కొండల రావు, చక్రవర్తి, రవి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారురి

## గ్రామదేవతల పండగలకు ఏర్పాట్లు పూర్తి



పరవాడ ,మార్చి 25 ,మేజర్ న్యూస్:మండలంలో గ్రామ దేవతల పండగలకు పలు గ్రామాలు సుందరంగా తీర్చిదిద్దారు. అందమైన విద్యుత్ దీపాలంకరణలతో గ్రామాలు నిండిపోయాయి. గ్రామాల్లో పోటాపోటీగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరిస్తున్నాయి. నేడు మంగళవారం పరవాడ పైడిమాంబ అమ్మవారి అమ్మవారు, తానంలో పరదేశి మాంబ అమ్మవారు, దేశపాత్రుని వాని పాలెం లో పోలమాంబ అమ్మవారు, నాయుడుపాలెంలో ముత్యాలమ్మ పండుగ లు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల పెద్దలు అమ్మవారి పండగ బాధ్యతలను తీసుకుని ఘనంగా జరపడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు .పరవాడలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలోను పండుగను నిర్వహిస్తుండగా, తానాంలో సర్పంచ్ కన్నూర్ దేవి వెంకటరమణ ఆధ్వర్యంలోనూ, నాయుడుపాలెంలో సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి ఆధ్వర్యంలో పండగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు .అమ్మవారి పండగ సందర్భంగా అమ్మవారి ఆలయాలు వద్ద ప్రత్యేక ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించదాడానికి గ్రామదేవతల పండగలతో పరవాడ మండలం గత రెండు రోజులుగా కళకళలాడుతోంది. ప్రతి గ్రామంలోనూ మూడు రోజులపాటు అమ్మవార్ల పండగలు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారంగా భావిస్తూ పండగలు నిర్వహిస్తున్నామని ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు.

## గిరిజనులు ఆత్మీయతో జీవనం

### విశాఖ శారదా పీఠాధిపతి స్వరూప నందంద్ర సరస్వతి స్వామి



పాడేరు, మార్చి 25:మేజర్ న్యూస్:గిరిజనులు ఆత్మీయతోజీవనం గడుపుతున్నారని విశాఖ శారద పీఠాధిపతి స్వరూప నందంద్ర సరస్వతి అన్నారు. సోమవారం మండలంలోని మినుములూరు పంచాయతీ సంగోడి గ్రామంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్వతి సమేత సిద్ధి సంఘ కుమార స్వామి వారి దేవాలయంను శారద పీఠాధిపతులు స్వరూప నందంద్ర స్వామి చేతులు మీదుగా ప్రారంభోత్సావం చేశారు.నూతన ఆలయంలో స్పటిక శివలింగం, పార్వతి దేవి నందీశ్వరుడు ఆలయశికర కళాసములను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ పరమ శివుడిని సంగుడి గ్రామంలో ప్రతిష్ట చేయడం ఆనందదాయకం అన్నారు. గిరిజన ప్రాంతాలు శ్రీరాముడికే సేవలు చేసిన ఆంజనేయ స్వామి పుట్టిన ప్రాంతాలని, గిరిజనుడే ఆంజనేయ స్వామి, ఆంజనేయుడే గిరిజనుడని, సనాతన ధర్మం అమాయక ప్రజలను రక్షించడానికి ఇలాంటి ప్రతిష్టలు ఇంకా జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పివో అభిషేక్,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,అరకు పార్లమెంటు అభ్యర్థి గుమ్మ తనూజా రాణి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

## ఆహుతులను అలరించిన కోలాటం పోటీలు



పరవాడ మార్చి 25 మేజర్ న్యూస్:పైడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కోలాటం పోటీల్లో పాల్గొన్న వాటిలోప్రథమ బహుమతి (15000) - బంగారమ్మపురం గ్రామానికి చెందిన వారికి, ద్వితీయ బహుమతి (12000) శ్రీరామపట్నం గ్రామానికితృతీయ బహుమతి (9000) ,మొగలిపురంగ్రామానికినాల్గవ బహుమతి,లక్కవరం (6000) మరియు అంకుపాలెం (6000),జుత్తాడకు ఐదవ బహుమతి (3000) ఎంపిక కాగా నగదు కోలాటం నిర్వాహకులకు గ్రామ పెద్దలు వైసీపీ సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, సిరపురపు రాజేష్, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీ స్కూల్‌లో అదరగొట్టిన సైన్స్ ఎగ్జిబిషన్



విశాఖపట్నం, మార్చి 25: పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందించేలా అక్కయ్యపాలెం ఎన్‌టీ స్కూల్‌లో రెండ్రోజుల పాటు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అబ్బురపరిచింది. చిన్నారులు తమ మేధస్సును ఉపయోగించి చేపట్టిన ప్రాజెక్టులు అదరగొట్టాయి. శనివారం ఏర్పాట్కైన శాస్త్రవేత్తలు, ప్రముఖుల చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌లో 1నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలు వారి ప్రాముఖ్యత, చరిత్రను వివరించారు. ఆదివారం నాటి సైన్స్ ఫెయిర్‌లో పలు ప్రాజెక్టులు, భారత్ గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థులు బృందాలుగా విడిపోయి సైన్స్, సోషల్, గణితం ఇలా అన్ని రంగాల్లోని మానవ మేధస్సుతో తయారైన పరికరాల్ని తయారు చేసి సందర్శకులకు వివరించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ బీవీ సాగర్ తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున వివిధ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారన్నారు. తమ పాఠశాల 50వసంతాలు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత ప్రతిభ కనబర్చేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

# కొత్తూరు మండలం లో మామిడి సుడిగాలి పర్యటన

## పలువురు నేతలను కలసి మద్దత్తు కోరిన యంజియర్



**కొత్తూరు, మార్చి 25, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం దేశం పార్టీ అభ్యర్థి , ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు సోమవారం ఎన్నికల పర్యటనలో భాగంగా కొత్తూరు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అధిష్టానం మామిడి కి టిక్కెట్ ప్రకటించిన తర్వాత మండలం లో మాజీ శాసన సభ్యులు కలమట అనుచరులను మర్యాద పూర్వకం గా కలసి మద్దత్తు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు పార్టీ అధిష్టానం కలమట కు టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించిన తర్వాత నివగాం లో ఆదివారం కలమట అనుచరులు ఏర్పాటు చేసిన తరువాత కలమట కు సంఘీభావం తెలిపిన నేతలను మామిడింగా కలుస్తున్నారు.సోమవారం మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, పెద్దిన కులశేఖరాల్వార్, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నం నాయుడు, చోదవరపు లోకేశ్వరరావులను మర్యాద పూర్వకంగా కలిశారు. వారు మద్ద త్తు ఇచ్చేందుకు సామరస్య పూర్వకంగా అంగీకరించినట్లు మామిడి అనుచరులు వెల్లడించారు. దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు పర్యటన లో కలమట అనుచరులు ఒక్కక్కరు మద్దత్తు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించడం విశేషం.గోవిందరావు పర్యటనలో అనూహ్య స్పందన లభిస్తోంది. ఆయన వెంట ఎద్దు దాసు నాయుడు, మాజీ యంపిపి సలాన మోహన రావు, యనమల గోవిందరావు, కోయిలాపు కృష్ణ మాచార్య, తదితరులు పాల్గొన్నారు.

# 13 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు



**గొలుగొండ, మార్చి 25, మేజర్‌న్యూస్:** అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తుండగా ఓ వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేశామని కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర తెలిపారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన రాజేష్ సోమవారం 13 మద్యం బాటిళ్లు పట్టుకు వెళుతుండగా కొంకసింగి జంక్షన్ వద్ద పట్టుకున్నామన్నారు. ఈ మేరకు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# డ్రగ్ మాఫియా రాష్ట్రంగా మార్చిన వైసీపీ

## పాతపట్నం దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు



**కొత్తూరు, మార్చి 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్ మాఫియా రాష్ట్రంగా తయారు చేశారని పాతపట్నం దేశం పార్టీ అభ్యర్థి మామిడి గోవిందరావు ఆరోపించారు. సోమవారం ఆయన కొత్తూరు మండలం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. ఐతే సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిర్వాకాన్ని తెలుగుదేశం పార్టీకి అపాదించే విధంగా కుట్ర చేస్తున్నారని దేశం మిత్రపక్షాల అభ్యర్థి గోవిందరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ పాలకులు భవిష్యత్తు తీర్చి దిద్దే యువత ను చిదిమేసి నాశనం చేశారని అన్నారు డ్రగ్స్, గంజాయి రవాణా అరికట్టాల్సిన వైసీపీ ప్రభుత్వం ప్రోత్సాహించడం వల్ల యువత భవిష్యత్ నాశనమైపోతుందని మామిడి ఆరోపించారు. విశాఖలో దొరికిన కొకైన్ మాఫియా అంతా జగన్ పార్టీ వారేనన్నారు.డ్రగ్ మాఫియా తో ఎటువంటి సంభంధం లేకుండానే బ్రెజిల్ దేశాధ్యక్షుడికి యంపి విజయ సాయిరెడ్డి ఎందుకు ట్విట్ చేశారని మామిడి ప్రశ్నించారు. సి బి ఐ విధులకు ఏ పి పోలీసు అధి కారులు ఎందుకు ఆటంకం కల్పించారని మామిడి ప్రశ్నించారు. టి డి పి హయాంలో పెట్టుబడులు ఆకర్షణ లో ఉన్న ఏ పి ని జగన్మోహనరెడ్డి గంజాయి, డ్రగ్స్ రవాణా లో మొదటి స్థానానికి చేర్చాడని ఆయన ఆరోపించారు. కూనం పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నాయకుడని, కూనం కుటుంబం మొత్తం వైసీపీ సభ్యులని యం జి ఆర్ పేర్కొన్నారు. ఈ సమావేశం లో నియోజకవర్గం దేశం నేతలు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట నియోజకవర్గ లలిత కుమారి పుట్టినరోజు వేడుకలు

**లక్కవరపుకోట, మార్చి 25, మేజర్‌న్యూస్:** ఎల్.కోట మండల కేంద్రంలో గల తన స్వగృహంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థి శ్రీమతి కోళ్ల లలిత కుమారిలి 54వ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆమె నివాసం చేరుకొని బాణసంచా కాలుస్తూ,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, అతిథులు పాల్గొన్నారు.

# నాటుసారాకు మద్యానికి బానిస కావద్దు

## ఎస్. ఐ జనార్ధనరావు



**వంగర, మార్చి 25, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని ప్రజలు మద్యానికి మత్తుకు బానిస కావద్దని వంగర ఎస్. ఐ జనార్ధన రావు ప్రజలను కోరారు. సోమవారం నాడు రాత్రి మండలంలో కొత్తవలస గ్రామంలో ప్రజల నుద్దేశించి మాట్లాడారు.గ్రామాల్లో నాటు సారా సేవించటంకాని, తయారు చేయటం,మద్యాయానికి దూరంగా ఉండాలని కోరారు. అంతే కాకుండా రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం గా జరిగటానికి అంతమందీ సహకరించాలని ఆయన ఆ గ్రామ ప్రజలకు సూచించారు. ఓటర్లు అందరూ ప్రశాంతంగా తమ ఓట్లను తమకు నచ్చిన వ్యక్తికి వేసు కోవాలని కోరారు. ఎవరికీ ఎవరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగటానికి అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెచ్‌సీ రాము,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన స్నేహితుని కుటుంబానికి సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

**లక్కవరపుకోట, మార్చి 25, మేజర్‌న్యూస్:** మండలం లోని ఖాసాపేట శివారు పోతల వాని పాలెం గ్రామానికి చెందిన పోతల త్రినాద అనే వ్యక్తి ఈ నెల 11 రోజుల క్రితం మరణించడం జరిగింది ఈ వార్త తెలుసుకున్న అతనితో కలిసి ఎల్ కోట జడ్పీ హై స్కూల్ లో పదవతరగతి వరకు చదువు కున్న పూర్వ విద్యార్థులు మరణించిన త్రినాథ కుటుంబం పరిస్థితి తెలుసుకుని వెంటనే స్పందించి అప్పటి స్కూల్ ఎస్ పీ ఎల్ బండ గోవిం దరావు అధ్వర్యం లో 50 వేలు సేకరించి ఆదివారం మిత్రులు అందరూ కలిసి త్రినాథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అలాగే మృతిని భార్యకు నగదు ను అందజేసి ఆ కుటుంబానికి అండ గా వుంటామని భరోసా ఇచ్చారు ఈ సహాయ సేకరణలో 96-97 బ్యాచ్ నుంచి 40 వేలు 97-98 బ్యాచ్ వాళ్ళు 10 వేలు మొత్తంగా 50 వేలు కలిపి సేకరించడం జరిగింది అని గోవిందరావు తెలిపారు

ఈ కార్యక్రమం లో దొడ్డి జగదీశ్ కొండేటి ఫణి కుమార్ కాటపల్లి రాంప్రసాద్ కొటాన ఎర్నాయుడు బొజంకి సూర్యనారాయణ గోవింద రావు పాల్గొన్నారు విరాలా లు అందించిన వారిలో పెంటపల్లి వెంకటరావు 5 వేలు గుమ్మడి సత్యన్నా రాయణ 4 వేలు ఇవ్వగా మిగిలిన మిత్రులు రజియా జ్యోతి తదితరులు వేయి రెండు వేలు 5 వందలు చప్పున అందజేశారు అని తెలిపారు.

# విజయమే లక్ష్యంగా పని చేయాలి



**మాడుగుల, మార్చి 25, మేజర్‌న్యూస్:** పార్టీలో ఎటువంటి విభేదాలు లేకుండా సమిష్టిగా కృషి చేసి విజయమే లక్ష్యంగా అందరూ పని చేయాలని మాడుగుల టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. సోమవారం మాడుగులలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపి పార్టీలు ముఖ్య నేతలతో ఉమ్మడిగా చర్చించి ఎమ్మెల్యే సీట్లు కేటాయించన్నారు. పార్టీ ఆదేశానుసారం శ్రమిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించిన తర్వాత ఇన్‌ఛార్జ్ పివిజి.కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడులను నేరుగా వెళ్లి కలుసుకున్నానని పార్టీ అభివృద్ధి కోసం చర్చించామన్నారు. అనంతరం వైసిపి నుండి పలువురు టీడీపీలో చేరడంతో వారందరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, ప్రధాన కార్యదర్శి ఉందూరు దేముడు, రమేష్, వడ్డి రాజ్‌కుమార్, రంజిత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో తేలికపాటి వర్షం

**అరకులోయ, మార్చి 25, మేజర్‌న్యూస్:** అరకులోయ పర్యాటక కేంద్రం పరిసరాల్లో సోమవారం తేలికపాటి వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొద్దిసేపు చిరుజల్లులు పడ్డాయి. వాతావరణంలో సంభవించిన పెను మార్పుల కారణంగా మధ్యాహ్నం వేళల్లో వర్షం కురిసింది. బలంగా వీచిన ఈదురుగాలులకు తోడుగా అప్పటికప్పుడు చిరుజల్లులు జోరుగా పడడంతో రోడ్లు, దుకాణాలు, హొటల్లో ఉన్న ప్రజలంతా ఒక్కసారిగా పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీ వర్షం కురుస్తుందేమోనని అందరూ భావించారు. కాని స్థానికులు ఊహించినట్టుగా అటువంటిదేమీ జరగలేదు. గత కొద్ది రోజులుగా ఎండ వేడిమి, ఉక్కపోతతో సతమతమవుతున్న ప్రజలు తేలికపాటి వర్షం కురియ డంతో ఉపశమనం పొందారు. ఈ తేలికపాటి వర్షం జీడి, మామిడి పిందెల కు ఎంతో మేలు చేకూరుస్తుందని గిరిజన రైతాంగం ఆనందం వ్యక్తం చేసింది.